RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :219 ఆదివారం , నవంబర్ 30, 2025, పేజీలు -20 వెల :5/-



## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

**సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ నివాళి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. - మిగతా2లో

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్ట్రాటజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని,-2లో

## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది.తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901నామినేషన్లు దాఖలు. రెండో రోజు మిగతా2లో

# భూములు అమ్ముకునే కుట్ర

**-గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం**

**-సిఎం రేవంత్‌పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. -మిగతా2లో



## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**-ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం**

**-చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు**

**అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు**

**-వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు..మిగతా2లో

## సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

**శివంగలపల్లి సర్పంచ్ స్థానానికి పోటీకి సిద్ధం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి మాజీ మావోయిస్టు నేత జ్యోతి బరిలోకి దిగుతున్నారు. మావోయిస్టు పార్టీలో 19 సంవత్సరాలుగా పనిచేసి ప్రజా సమస్యల పోరాటానికి కృషి చేశానని, 2023 సంవత్సరంలో సంవత్సరంలో లొంగిపోయిన అనంతరం, గ్రామంలో ప్రజల సమస్యలపై దృష్టి సాధించినట్లు తెలిపారు. ఋాడేళ్ల క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు. కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి..19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు -మిగతా2లో

# దీక్షా దివస్ పేరుతో డ్రామాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లని.. అధికారం పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని డిమాండ్ చేశారు. అది చెపివుంటే ప్రజలు గమనించే వారని అన్నారు.రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందన్నారు. ఈ విజయాలను ప్రజలకు మిగతా2లో

## ఆత్మత్యాగం చేసిన వారికన్నా మీరు గొప్పా?



**శ్రీకాంతచారి ఆత్మత్యాగం గుర్తుకు రావడం లేదు**

**గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్యలను ఎందుకు విస్మరించారు**

**కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దదని చెప్పుకోవడం సరైందా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు.ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత -మిగతా2లో

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**-అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం -ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు -అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, మిగతా2లో

## దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వారు స్మరణీయులు

**వీరనారి అవార్డుల ప్రదానోత్సవంలో సిపి సజ్జన్నార్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను మర్చిపోకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. సైనిక్‌పురి ఎంకే రావు మెమోరియల్ హాల్లో శనివారం బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.



మిగతా2లో

## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

**-ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి**

**-రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి.బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు,వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా2లో

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్

**-మొదటి పేజీ తరువాయి:** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**-మొదటి పేజీ తరువాయి:** రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

## సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

**-మొదటి పేజీ తరువాయి:**.కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. ప్రజాసేవ చేసే అవకాశం కోసం సర్పంచి పోటీలో నిల బడినట్లు జ్యోతి తెలిపారు.

## దీక్షా దివస్ పేరుతో డ్రామాలు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. వీటిని అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని అన్నారు. అమరులు పోయారు ..వారి కుటుంబాలు పోయాయని అన్నారు. కానీ బిఆర్ఎస్ నేతలు మాత్రం కోట్లకు పడగలెత్తారని మండిపడ్డారు. ఆ పార్టీ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం.. లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని మంత్రి అన్నారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో ఆమెపై అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరయ్యారు.

## దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వారు స్మరణీయులు

**-మొదటి పేజీ తరువాయి:** సైనిక్‌పురి ఎంకే రావు మెమోరియల్ హాల్లో శనివారం బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండో పాక్ యుద్ధంలో అనేకమంది అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 51 మంది మాజీ సైనిక ఉద్యోగులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీసు శాఖ మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఐటీ సెంట్రల్ ఇన్వెస్ట్ గేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. సెన్సేషనల్ కేసులతో పాటు కీలక కేసులను సీఐటీకి బదిలీ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సాధారణ కేసులతో సంబంధం లేకుండా సీఐటీ టీమ్ ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని భావిస్తున్నారు పోలీస్ ఉన్నతాధికారులు. కేసు దర్యాప్తు దగ్గర నుంచి కోర్టులో ఛార్జ్ షీట్స్, ట్రయల్ వరకు సీఐటీ టీమ్ మానిటర్ చేసే విధంగా అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

**-మొదటి పేజీ తరువాయి:** బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్‌టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇది జీవించే హక్కు ఉల్లంఘనేనని తెలిపారు. దీంతో.. ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం నిర్వహించాలని సీఐఆర్‌టీని ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

**-మొదటి పేజీ తరువాయి:** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. కృష్ణానది నీళ్ల పంపకంపై ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా ట్రైబ్యునల్ ముందు మూడు రోజులుగా వాదిస్తుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఈ విషయంపై మాట్లాడటం లేదు. తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచాలని చూడొద్దు. తెలంగాణ రావడంతోనే మన రాష్ట్రం పచ్చని మాగాణిగా మారి పంటలు పండుతున్నాయి. రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ పోరాట చరిత్ర ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం దీక్ష దివస్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**-మొదటి పేజీ తరువాయి:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బిసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆత్మత్యాగం చేసిన వారికన్నా మీరు గొప్పా?

**-మొదటి పేజీ** తరువాయి: ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోవడం లేదని ఎత్తి చూపారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమానించడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు.కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**-మొదటి పేజీ తరువాయి:** ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ మహిళా క్యాంపస్ లో ఫుడ్ ఫెస్టివల్ వేడుక

**తెలంగాణ దినపత్రిక: నవంబర్ 29 బోధన్ పట్టణం**

బోధన్ పట్టణంలో విద్యా వికాస్ జూనియర్ కళాశాల మహిళా క్యాంపస్ లోని ఫుడ్ ఫెస్టివల్ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో కళాశాల సిబ్బంది సహకారంతో విద్యార్థినీలు అనేక రకాల రుచికరమైన ఆరపదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు కళాశాల విద్యార్థినీలు ఉపాధ్యాయులు ఆనందంగా ఉత్సవంగా. ఫుడ్ ఫెస్టివల్ వేడుకగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఈ వేడుకలోని. ఎన్నో రకాలైన రుచికరమైన వంటకాలు విద్యార్థినిలు





తయారుచేసి వాటి యొక్క ఉపయోగాలను విలువలను ఆహార పదార్థాల విటమిన్స్ ప్రత్యేకతను ఆరోగ్యగతను కళాశాలలో ఉన్న విద్యార్థులకు పూర్తిగా విశ్లేషించారు. ప్రస్తుత విద్యార్థులు జంక్ ఫుడ్ అయినటువంటి బర్గర్లు దిల్ పసంద్ వంటి పదార్థాలకు అలవాటు పడ్డారని అన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ యొక్క కళాశాల రెస్పాండెంట్ శ్రీనివాస్ అనేక రకాల పదార్థాల ప్రాధాన్యతను విద్యార్థులకు విద్యార్థినీలకు తెలియజేసి అభినందించారు.

# కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్లు

**-బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను నోటిపై చేయడం సిగ్గు చేటు**
**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల కండువాలతో నిరసన**
**-సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు నిరసన**

**నేరేడుచర్ల : నవంబర్ 29 తెలంగాణ పత్రిక**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనని నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యాలకు కార్మికులు గులాంగిరి చేసేలా ఈ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్లను అమలు చేస్తున్నదని చెప్పారు. అందువల్ల కార్మికులు జీత కార్మికుల హక్కులకే కాదు... ఆర్థిక వ్యవస్థకూ దెబ్బేనన్నారు. దశాబ్ద కాలంగా కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి 29 కార్మిక చట్టాలను సాధించుకున్నారని గుర్తు చేశారు. ఏ చట్టం కూడా పోరాటం చేయకుండా రాలేదని తెలిపారు. కార్మికుల హక్కులకు రక్షణ ఉన్న చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మార్చి కార్మికుల హక్కులను హరించిందని విమర్శించారు. చట్టాలతో కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేయడం, కార్పొరేట్లకు లాభాలు తెచ్చి పెట్టడం, ఆదాయాలు పెంచుకోవడం, సంపద కొద్ది మంది చేతుల్లో పోగుపడటం, కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోందని తెలిపారు. ఈ చట్టం పరిశ్రమలను ఎప్పుడు పడితే అప్పుడు మూసేందుకు యాజమాన్యాలకు వీలు కల్పించిందన్నారు. అప్పుడు కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని చెప్పారు. హక్కుల సాధన కోసం కార్మికులకు ఉన్న సమ్మె అనే ఆఖరి ఆయుధాన్ని కూడా బీజేపీ ప్రభుత్వం లేకుండా చేసిందని విమర్శించారు. సమ్మెకు మద్దతు ఇచ్చే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల నేతలపై కేసులు పెట్టి జైలుకు పంపే అవకాశాన్ని లేబర్ కోడ్లు కల్పించాయన్నారు. సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్ వంటి సౌకర్యాల్లో కేంద్రం కోత పెట్టిందని చెప్పారు. ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రతి అంశానికి ఆధార్ లింక్ పెట్టడంతో వలస కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పది లక్షల విలువైన నిర్మాణం చేపడితే ఒక శాతం సెస్ కార్మిక వెల్ఫేర్ బోర్డుకు చెల్లించే విధానం అమలుల్లో ఉందని, దాని స్థానంలో 50లక్షల విలువ ఉంటేనే సెస్ చెల్లించాలనే నిబంధనను పెట్టి కేంద్రం పెద్ద పెద్ద కంపెనీలకు మేలు చేసిందన్నారు. వెల్ఫేర్



బోర్డుకు సెస్ చెల్లించకపోతే కార్మిక సంక్షేమం, భద్రత, రక్షణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నిర్మాణ ప్రదేశాలను పర్యవేక్షించే అధికారాలను తొలగించిందని, ఆయా కంపెనీలు సెల్ఫ్ సర్టిఫికెట్స్ ఇస్తే సరిపోతుందని పేర్కొందని తెలిపారు. పని గంటలు పెంచడంతోపాటు వారాంతపు సెలవులను కూడా ఈ కోడ్లు హరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రం మినహా రెండు తెలుగు రాష్ట్రాలు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పని పది గంటలకు పెంచుతూ జీవోలు ఇచ్చారని విమర్శించారు. ఫలితంగా కొత్త వారికి ఉద్యోగాలు కూడా రావన్నారు. దేశంలో నిరుద్యోగం మరింత పెరుగుతుందని చెప్పారు. సాంకేతికత పెరిగితే శ్రమ తగ్గాల్సిన చోట పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులకు పోరాటం తప్ప మరో మార్గం లేదనీ, అందుకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, చింతల ఈశ్వరయ్య దోమకొండ మనోజ్ దేవులపల్లి వెంకటాచారి, సైదా నాయక్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**-జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

**ఏటూరునాగారం(ములుగు)నవంబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీ లను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని




నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కర దీపికలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల



కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు) నవంబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-%ూ% ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171-%దీ% ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171-C ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171-%జు% మరియు 171-%ఖీ% ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దీక్షా దివాస్ సందర్భంగా మూసాపేట్ లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కూకట్‌పల్లి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**



మలిదశ ఉద్యమానికి ఊపిరి పోస్తూ కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఘట్టాన్ని దీక్షా దివాస్ గా జరుపుకుంటున్న సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కేసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసిఆర్ ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని తెలంగాణ వచ్చుడో... కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ఉద్యమజ్వాలను రగిల్చి ప్రత్యేక తెలంగాణ సాధనకు బాటలు వేసిన ఆ అపూర్వ ఘట్టాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, బాబురావు, వేణు, తుకారాం, సుందర్, రవిసింగ్, నర్సింహా, విష్ణు, రాజు, తూము మనోజ్, సత్యనారాయణగౌడ్, దేవేందర్, రవీందర్, అనంత్ గౌడ్, రాంచందర్, రాము, కృష్ణ, దస్తగిరి, వీరాచారి, సంజయ్, అశోక్, కిరణ్, ప్రభాకర్, పాండురంగారెడ్డి, నిఖిల్, ప్రదీప్, దాస్, సాయికృష్ణ, రాహుల్, సాయి, శ్యామల, రమాదేవి, పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తెలంగాణవాదులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు

**వేములవాడ, నవంబర్,29, తెలంగాణ పత్రిక.**



దీక్షా దివస్ సందర్భంగా వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి, బ్రిడ్జి వద్ద అమరవీల స్థూపానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ. 2009 నవంబర్ 29 కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష వల్లే తెలంగాణ సాధ్యమైందని, 11 రోజులపాటు నిరవధిక నిరాహార దీక్ష చేసి, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని, తెలంగాణ వచ్చిన అనంతరం పదేళ్లపాటు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని పోయి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని, రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. దీక్ష దివాస్ లో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, ముద్రకోల వెంకటేశం, నీలం శేఖర్, వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్.వి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్‌పల్లి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**



దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని శివానంద హాస్పటల్లో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోగులకు పెద్దసంఖ్యలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీ.ఆర్.ఎస్.వీ విద్యార్థి విభాగం నాయకులు తూము నిఖిల్ కుమార్, యశ్వంత్ కుమార్, బత్తుల చైతన్యయాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే

**కూకట్‌పల్లి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**




దీక్షా దివాస్ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్ కుమార్, నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ప్రాణాలను అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్నిరంగాల్లో గత పది ఏళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రం స్ఫూర్తిగా మారిందన్నారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా వంటి గొప్ప పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు.

## సంగారెడ్డి అలర్ట్ డిసెంబరు ఒకటి నుంచి పోలీసు యాక్ట్ అమలు

సంగారెడ్డి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



.సంగారెడ్డి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా డిసెంబరు ఒకటి నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్పం కాల్స్ తెలిపారు ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి , సభలు, సభలు సమావేశాలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలుకార్యక్రమాలు చేపడితే ధర్నాలు, ర్యాలీలు, సభలు సమావేశాలు అందువలన కార్యక్రమాలను నిర్వహించరాదని ఆయన సృష్టం చేశా రూ. మన్మధు లేకుండా కార్యక్రమాలు చేపడితే కాటన్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు జిల్లాలో శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్ష్మణ్ తండా బిఆర్ఎస్ కార్యకర్తలు

దేవరుప్పుల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):



మండలంలోని లక్ష్మణ్ తండాకు చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో వారికి ఎమ్మెల్యే పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని, అందుకే ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైపు భారీ వలస: ఖానాపూర్లో పటిష్టమవుతున్న చేయి గుర్తు

-ప్రజా సంక్షేమ పథకాల 'వేడి'కి ఇతర పార్టీల నేతల్లో కదలిక!




తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30 :

ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన మద్దతు లభిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజారంజక పాలనకు, అట్టడుగు వర్గాల సంక్షేమానికి చూపుతున్న నిబద్ధతకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని ఆర్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ ఈ చేరికల పర్వానికి వేదికైంది. ఖానాపూర్ శాసనసభ సభ్యుడు వెడ్మ బొజ్జు సమక్షంలో, జన్నారం రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్ మరియు జక్కు భూమేశ్ సహా పలువురు మాజీ ప్రతినిధులు, వారి అనుచరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. 'ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలుసుకున్నారు' – వెడ్మ బొజ్జు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, ఇతర పార్టీల నాయకుల చేరికలు కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసానికి నిదర్శనమని అభివర్ణించారు. "మేము చేస్తోన్న ప్రతి కార్యక్రమం, ప్రతి సంక్షేమ పథకం బీజేపీ, బీఆర్ఎస్ వంటి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో ఎవరి కోసం పనిచేస్తున్నారో వారికి అర్థమైంది. అందుకే, ఆ పార్టీల నాయకులంతా ప్రజా సేవకు నిజమైన వేదిక కాంగ్రెస్ అని గుర్తించి మా పార్టీలోకి వస్తున్నారు." పార్టీలోకి కొత్తగా వచ్చిన నాయకులకు వెడ్మ బొజ్జు స్వాగతం పలికి, వారి సేవలను పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ చేరికలు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరింత మైలేజ్ ఇస్తాయని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశాయి.

## మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు నూతన డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు.

కోదాడ : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



కోదాడ నూతన డిఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాస్ రెడ్డి ని డిఎస్పి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి కి భారతమాత చిత్రపటాన్ని బహుమతి అందజేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సేవాపక్ష కో కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, బిజెపి సీనియర్ నాయకులు స్వామి నాగేశ్వరావు, కోదాడ పట్టణ సేవా పక్షం దళిత మోర్చా నాయకులు వంగాల పిచ్చయ్య, కోదాడ మహిళా మోర్చా సేవా పక్షం కో కన్వీనర్ దేవునూరి లక్ష్మీ, బొగ్గవరపు శ్రీదేవి, బిజెపి సీనియర్ నాయకులు, కొదుమూరి ఈశ్వర, ఏనుగుల ఏలేశ్వరావు, కుక్కడపు వెంకటేశులు, మిట్టపల్లి శ్రీనివాసరావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ సేవా ప్రస్థానం: 36 ఏళ్ల తర్వాత ఎస్.జి.టి. ఉపాధ్యాయుని పదవీ విరమణ!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30:




మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని విద్యారంగంలో మూడున్నర దశాబ్దాల (36 ఏళ్లు) పాటు అవిశ్రాంతంగా సేవలు అందించిన సీనియర్ ఉపాధ్యాయుడు మహమ్మద్ అబ్దుల్ గఫార్ శనివారం, నవంబర్ 30, 2025 నాటికి తన సుదీర్ఘ సర్వీసును విజయవంతంగా పూర్తి చేసుకుని పదవీ విరమణ చేశారు. ఘనంగా పదవీ విరమణ సన్మానం ఈ సందర్భంగా, జన్నారం ఎస్సీ కాలనీలోని ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో ఆయనకు ఘనంగా పదవీ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు. 1986లో మొదలైన ప్రస్థానం మహమ్మద్ అబ్దుల్ గఫార్ గారి ప్రస్థానం 1986లో స్పెషల్ టీచర్‌గా విద్యా శాఖలో ప్రారంభమైంది. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు బోధన అందించడంలో విశేష కృషి చేసి, ఎందరో చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఆ తర్వాత, తన నైపుణ్యాన్ని విస్తరించుకుంటూ లిఎస్.జి.టి (సెకండరీ గ్రేడ్ టీచర్)లిగా పదోన్నతి పొంది, సాధారణ విద్యార్థులకు కూడా ఉన్నతమైన బోధన అందించారు. 36 సంవత్సరాల నిస్వార్థ సేవ 1986లో మొదలైన ఆయన సర్వీస్ ప్రస్థానం సరిగ్గా 36 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 30 నవంబర్ 2025తో ముగిసింది. ఈ సుదీర్ఘ కాలంలో, అనేక మంది విద్యార్థులు ఆయన బోధనలో రాణించి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. కఠినమైన పాఠ్యాంశాలను కూడా సులభమైన పద్ధతిలో బోధించడం, క్రమశిక్షణతో పాటు మానవతా విలువలను నేర్పించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. సన్మాన వేడుకలో ప్రశంసలు ఈ సన్మాన మహోత్సవానికి ఎం.ఈ.ఓ. విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కలిసి గఫార్ గారికి శాలువ కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఎం.ఈ.ఓ. విజయకుమార్: మాట్లాడుతూ, "గఫార్ కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, మా అందరికీ ఒక మార్గదర్శి. అతని క్రమశిక్షణ, నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం" అని కొనియాడారు. పూర్వ విద్యార్థులు: తమ గురువు బోధనను, ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకుని, భావోద్వేగానికి లోనయ్యారు.

**గఫార్ సందేశం**

రిటైర్మెంట్ సందర్భంగా మహమ్మద్ అబ్దుల్ గఫార్ గారు మాట్లాడుతూ, "నా జీవితంలో విద్యార్థులకు బోధించడం ఒక గొప్ప సంతృప్తిని ఇచ్చింది. ఈ 36 ఏళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. ఉపాధ్యాయుడిగా ఆయన సేవలు, అందించిన విలువలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ తర్వాత కూడా అతను ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి. దయాకర్, చెట్టి రాజశేఖర్, జాజాల శ్రీనివాస్, నగూరి సత్యనారాయణ, కట్ట రాజమౌళి, బుచ్చన్న, విజయ కుమారి, జయమని, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవ చేసే బిజెపి అభ్యర్థులకు పట్టం కట్టండి

– కరీంనగర్ మాజీ మేయర్ వై సునీల్ రావు..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక).



గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ మాజీ మేయర్ వై సునీల్ రావు వీణవంక మండల ప్రజలకు పిలుపునిచ్చారు. వీణవంక మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో వై సునీల్ రావు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎలక్షన్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి గ్రామ పంచాయతీలలో ఒక చీపురు కట్ట కొనాలన్న కేంద్ర నిధులను తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. మన ప్రియతమ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన పార్లమెంటు అభివృద్ధి కొరకై వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నాడు.గ్రామాల అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా పది లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం సొంతంగా ఫండింగ్ పెడతానని ప్రజలకు తెలియజేయుతున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పైసలు ఇచ్చే ప్రభుత్వం లో పనిచేస్తున్న కార్యకర్తలను,సర్పంచి అభ్యర్థుల గెలిపించుకోండి. ఎలాంటి ఒక రూపాయి ఇవ్వని అభ్యర్థులకు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధికి కుంటుపడుతుందని మేము కోరడం జరుగుతుంది. కావున మా అభ్యర్థులు గెలిపించి కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పార్లమెంటు సభ్యుడు ప్రత్యేకమైన నిధులతో చెరువతో మీ గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు బత్తి నరేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చెన్న మాధవుని నరసింహారాజు, గొడుగు వినోద్, మాడుగురి సమ్మిరెడ్డి, లింగారెడ్డి ,ముత్యాల రవీందర్, కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్,వీరాస్వామి, స్వామి, దసారపు అశోక్, మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, మడికొండ వెంకటేష్,చేతి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, తోడేటి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ప్రాపర్టీ టాక్స్ అసమానతలపై 'జనం కోసం' ఆరోపణలు జిహెచ్ఎంసి విచారణ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 29,(తెలంగాణ పత్రిక)




శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ జిహెచ్ఎంసి సర్కిల్ 21, పరిధిలో పలుచోట్ల ప్రాపర్టీ టాక్స్ తక్కువగా వసూలు అవుతోందని ఆరోపిస్తూ జనం కోసం, అనే పౌరసంస్థ జిహెచ్ఎంసి కి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా సంస్థ అధినేత మూడు భవనాలకు సంబంధించి అసమానతలు ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించిన విషయాన్ని వెల్లడించారు. విజయ రాఘవ చాంబర్స్‌పై ఆరోపణలు, చందానగర్ హైవేపై ఉన్న విజయ రాఘవ చాంబర్స్ భవనానికి గత పలు సంవత్సరాలుగా తగిన ప్రాపర్టీ టాక్స్ విధించలేదని జనం కోసం" పేర్కొంది. ఈ వ్యవహారంలో జిహెచ్ఎంసి సర్కిల్%-%21లో పనిచేస్తున్న ఏఎంసి కృష్ణ, పర్యవేక్షణపై కూడా సంస్థ ప్రశ్నలు లేవనెత్తింది.గౌతమీ నగర్ (హౌస్ నం. 2-49/1) నిర్మాణం గృహనివాస అనుమతితో నిర్మించిన ఈ భవనాన్ని వాణిజ్యపరంగా వినియోగిస్తున్నప్పటికీ, ప్రస్తుత ప్రాపర్టీ టాక్స్ కేవలం ?4,438 మాత్రమే వసూలవుతున్నదని సంస్థ తెలిపింది. దాదాపు 7,500 చదరపు అడుగుల నిర్మాణానికి ఇది తక్కువగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో కూడా స్థానిక అధికారుల పాత్రపై సందేహాలు వ్యక్తం చేశారు. చందానగర్ (హౌస్ నం. 6-60) నిర్మాణంపై ఆరోపణలు అదే సంస్థ వివరాల ప్రకారం, మూడు అంతస్తుల ఆధునిక నిర్మాణం అయిన ఈ భవనానికి దాదాపు 7,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్నప్పటికీ, ప్రస్తుత టాక్స్ ?13,556 మాత్రమే ఉండడం అసాధారణమ ని జనం కోసం అధినేత కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు..

# అంటరానితనమును ఎసంపూర్ణంగా నిర్మూలించాలి

-పౌర హక్కుల దినోత్సవములో అధికారులు

వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం



చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో శనివారం ఉదయం "పౌరహక్కుల దినోత్సవం"మండల అధికారులు,గ్రామ షెడ్యూల్డ్ కులాల ప్రజల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ముందుగా మండల రెవిన్యూ ఆర్.ఐ రాములు మాట్లాడుతూ – మీకు గ్రామంలో అంటరానితనానికి సంబందించి ఎలాంటి సమస్యలున్నా మాకు తెలియజేస్తే పై రెవిన్యూ మరియు పోలీస్ అధికారులకు తెలియజేసి,మీ సమస్య పరిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.అనంతరం కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – ప్రతి ఒక్క షెడ్యూల్ కులాల విద్యార్థి చదువుకుని చైతన్యవ%శీ% తులైతే ఇలాంటి అంటరానితనం అనే పదాన్ని డిక్షనరీ నుంచే శాశ్వతంగా తొలగించవచ్చు.ఈనాడు దేశంలో ఈ సమస్య నుంచి 90% బయటపడగలిగాము.ఇంకా 10% మాత్రమే అప్పుడప్పుడు కనపడుతుంది.ప్రతి ఒక్కరు అక్షరాస్యులైతే ఆ పది శాతాన్ని కూడా రూపుమాపగలం.ఆ రోజుల్లో దళితులు పడ్డ కష్టాలు,నష్టాలు,పడ్డ కష్టాలు, అనుమానాలను అనుభవజ్ఞులైన పెద్దలు చెప్తుంటే వింటూనే ఉంటాము.మిగతా కులాల వాళ్ళు అంతా కలసి మిమ్మల్ని మంచి నీళ్ల బావుల దగ్గరికినీళ్ల కోసం రానివ్వకపోవడం,వారిని ముట్టుకోక దూరంగా ఉంచడం,కులం పేరుతో దూషి%శీ%చడం,వాళ్ళచేత అడ్డమైన నీచపు పనులు చేయించడం,సాటి మనుషుల్లా కాకుండా హీనంగా చూడటం లాంటి పనులు చేసేవారని విన్నాము.అయితే,ఈనాడు విద్యతో వచ్చిన వివేకం,విచక్షణ జ్ఞానం,ఆలోచనలో వచ్చిన విచక్షణ జ్ఞానం వలన అలాంటి దురాచారాలకు చాలా వరకు దూరమై ఇంచుమించు అన్ని గ్రామాలలో అందరు కలసి,మెలసి జీవిస్తూ,గ్రామ అభివృద్ధికి కలసి కట్టుగా కృషి చేయడం అభినందించదగిన విషయం.ఈ మార్పు అంతా ముఖ్యంగా ఒక్క విద్య ద్వారానే వచ్చింది.విద్యకు అంతటి శక్తి ఉంది.పౌరహక్కుల దినోత్సవం ప్రారంభం నుంచి ఈనాటి వరకు ప్రతినెలా క్రమం తప్పకుండ ప్రతినెలా ఏదో ఒక గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి వెళ్తుంటాను.కానీ,ఏ ఒక్క ఊరిలో కూడా మా ఊర్లో అంటరానితనం పాటిస్తున్నారు అని ఏ ఒక్కరు కూడా చెప్పకపోవడం సమాజంలో వచ్చిన మార్పుకు నిదర్శనం.ఇకముందు కూడా గ్రామస్తులందరు ఇలాగే కలసి,మెలసి ముందుకు సాగి,గ్రామాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ పెద్దలు,యువత స్పందించి అంటరానితనం పట్ల తమ అనుభవాలు,అభిప్రాయాలు క్లుప్తంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్.ఐ రాములు,కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,యువత,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**-సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు. ఆర్ఎన్ రమేష్ డిమాండ్**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29

అమరచింత మున్సిపల్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు పెండింగ్లో ఉన్నందున సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ నాగరాజు వినతి పత్రం సమర్పించారు సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలని నెల నెల ఇవ్వకుండా మూడు నెలల పాటు పెండింగ్లో పెట్టడం తో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అప్పులు చేసి జీవనం కొనసాగిస్తున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలని చెల్లించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ సార్ గారిని కోరడం జరిగింది. 18 నెల పిఎఫ్ పెండింగ్లో ఉన్నందున పిఎఫ్ ని వెంటనే కార్మికుల పిఎఫ్ అకౌంట్ లో జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు చలిచాలని జీతంతో బ్రతుకుతుంటే ప్రభుత్వాలు నెలల తరబడి కార్మికులకి వేతనాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులని విస్మరించిందని, బీసీ మంత్రి అయిన వాకిటి శ్రీహరి నియోజకవర్గంలోని కార్మికులకి పెండింగ్ వేతనాలు ఉండడం, మంత్రి వాకిటీ శ్రీహరి గారికి అవమానకరమని అన్నారు. వెంటనే మంత్రి గారు జోక్యం చేసుకొని రాబోయే, క్రిస్టమస్ పండుగ



దృష్టిలో ఉంచుకొని కార్మికులకి మూడు నెలల వేతనాల బకాయిలను చెల్లించాలని మంత్రి వాకిటీ శ్రీహరిని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఎం . ప్రభాకర్, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, కాకి శ్రీను, రాజశేఖర్, చిన్న,శ్రీనివాస్, మహేందర్, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

# పెంటకుర్ధు గ్రామానికి చెందిన గైని వెంకటేష్ సర్పంచిగా నామినేషన్

**-గ్రామ ప్రజలతో ర్యాలీగా వచ్చి నామినేషన్**

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. నవంబర్. 29.



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటకుర్దు గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రానికి భారీ ర్యాలీతో తరలివచ్చిన గ్రామ ప్రజలు సర్పంచ్ నామినేషన్స్ మరియు అలాగే వార్డు మెంబర్స్ నామినేషన్స్ ఈరోజు చివరి రోజు కావున పెంటకుర్దు గ్రామం సందడిగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కాలం తర్వాత సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది

# నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా షేక్ అజిత్ భరిలోనికి సిద్దాం

**-ఎల్లమ్మగూడ సర్పంచ్ నామినేషన్ దాఖలు కోసం 250 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ...**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 29 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ పరిధిలోని ఎల్లమ్మగూడ నూతన గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా షేక్ అజిత్ నామినేషన్ దాఖలు చేయండి కోసం . తమ గ్రామం నుంచి 250 ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా సిరిచెల్మ గ్రామపంచాయతీలోని క్లస్టర్కు చేరుకుని ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి -ఎమ్ ఎల్ ఏ ప్రేమ్ సాగర్ రావు

లక్షెట్టిపేట, నవంబర్ 29, తెలంగాణ పత్రిక:

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఐబీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. హాజీపూర్ మండలంలో దేశంలోనే మొదటి ఫిష్ పాండ్ నిర్మాణం, మెడికల్ కాలేజ్, ఇండస్ట్రియల్ పార్క్, లక్షెట్టిపేటలో ప్రభుత్వ పాఠశాల, కళాశాల, ఆసుపత్రి నిర్మాణం, దండేపల్లి లో సోలార్ ప్లాంట్ ఇంకా ఎన్నో రకాల పనులు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి, మంత్రులు సహకారంతో నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ అందుబాటులో వస్తుందని తెలిపారు. ప్రతి పక్షాలకు అన్ని రకాలుగా జవాబు చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. అంతకుముందు మూడు మండలాల సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ,



నాయకులు నాగభూషణం, ఆరీఫ్, త్రిమూర్తి, అంకతి శ్రీనివాస్, పింగిలి రమేష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**-క్యాంపు కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500/-**

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 29

సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ



సహాయాన్ని మంజూరు చేసిందని. లబ్ధిదారుల ప్రతి ఫైల్ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల



ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసరచన

**-ఇసుకమాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు..**
**-గుంపుల చెక్ డ్యాంపై న్యాయవిచారణ చేపట్టాలి..**
**-ఎండుతున్న పంటలు..**
**-రైతులకు భరోసానిచ్చేదెవరు..**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి..**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక)

ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆర్ఎస్ పార్టీ అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

**ఎవ్వరినీ వదిలిపెట్టం..**

గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు లేదు నాణ్యతాలోపమని ప్రస్తుత ఎమ్మెల్యే, లేదు లేదు కాంగ్రెస్ నేతలే కూల్చారని బిఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతుల కంట కనీరు తూడిచేదెవరు..**



చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు. రూ.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 29:



రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో గాంధీనగర్ ఐలా అధ్యక్షులు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధర్మస్థాపనకై జన్మించిన దైవం హరిహర సుతుడు అయ్యప్ప అని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాంరెడ్డి నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు సతీష్ గట్టోజీ, వివేకానంద యూత్ అసోసియేషన్ జల్దా లక్ష్మీనాథ్, నందా నగర్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, సీనియర్ రమేష్ గౌడ్, అల్లావుద్దీన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కారు ఢీకొని మహిళా దుర్మరణం






సంగారెడ్డి నవంబర్ 29, (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని ఎం ద్వారకేసరి 52 అనే మహిళ మృతి చెందింది పటాన్చెరువు మండలం భాను కు చెందిన ఆమె. శ్రీకృష్ణ దేవాలయం ఎదురుగా రోడ్డు దాటుతుండగా సంగారెడ్డి హైవే రోడ్డు పై ఘటన చోటు చేసుకుంది. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి వైపు వస్తున్న కారు ఆమెను ఢీకొట్టింది తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ రామనాయుడు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇక పూర్తి వివరాలు తెలిసి రావాలని ఆయన తెలియజేశారు

# ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 29:



బీఆర్ఎస్ పార్టీ వర్కంగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆద్వర్యంలో గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఏమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణా రావు, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో జిందా మౌలాలి దర్గా పండుగ.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 29.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జిందా మౌలాలి దర్గా దగ్గర గ్రామానికి చెందిన ముస్లిం కులస్తులు బంధువులు పాల్గొని దర్గాలో పూలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మౌలానా ఫకీర్ మహమ్మద్ అజ్జు ఫౌండేషన్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దాతల చోరువతో వృద్ధులకు చేయూత కార్యక్రమం

భీమారం, నవంబర్ 29, తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రంలో శనివారం రోజున మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాల లోని అనాధ వృద్ధులకు జ్యోతి వికాస సంస్థ నుండి ప్రతి సంవత్సరం దుప్పట్లు,బట్టలు, నిత్యవసర వస్తువులు ఇవ్వడంతోపాటు వాళ్లకు భోజనం పెట్టి ఖర్చులకు డబ్బులు అందిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతి వికాస సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన ఉప్పమల్ల చందు, పోడేటి రవి, గుడిమల్ల వెంకన్న, గద్దె రాంరెడ్డి, జరుపుల రమేష్, పిట్టల భూమక్క, భీమారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి వికాస సభ్యులు సిస్టర్ మంజు, సిస్టర్ ఏమ్మి, ఏ సునీత, డి రాజేశ్వరి,ఎం జ్యోతి, జి వసంత,సి శిరీష లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ కు నామినేషన్ దాఖలు చేసిన కౌవులే యాదగిరి

సదాశివపేట, నవంబర్ 29,(తెలంగాణ పత్రిక)



సదాశివపేట మండలంలో వెంకటాపూర్ గ్రామపంచాయంతి ఎన్నిక కొరకు కౌవులే యాదయ్య తన ప్యానల్ తో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినయ్ కుమార్, రమేష్ లకు తన నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. ఇట్టి సందర్భంగా కౌలే యాదగిరి మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామప్రజల అవసరాలకనుగుణంగా గ్రామంలో ఎటు వంటి సమస్యలున్నాయని నేను గత కొద్ది రోజులుగా గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వాటన్నిటినికి చలించి నేను మాగ్రామానికి స్కర్పంచ్ గా ఎన్నిక కావడానికి ముందుకొచ్చాను. కావున ఒక నూతన యువనాయకునికి మీ యొక్క అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించి గ్రామ పంచాయతీకి పంపించ వలసిందిగా గ్రామ ప్రజలందరిని అభ్యర్తిస్తున్నానని సర్పంచ్ అభ్యర్థి కౌవులే యాదగిరి అన్నారు. ఈ సారి ప్రజలందరూ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మీ యొక్క ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి నామినేషన్ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యునిగా కుదైగారి సలీం, 6వ వార్డు సభ్యునిగా దుర్గం బోయిని పోచయ్య, 7వ వార్డు సభ్యునిగా బోయిని పోచయ్య, 9వ వార్డు సభ్యునిగా దుర్గం బోయిని సుజాతలు నామినేషన్ లను సమర్పించారు. మా ప్యానల్ నుండి పోటీ చేస్తున్నటువంటి మా వార్డు మెంబర్లను మరియు నన్ను భారీ మెజారిటీతో గెలిపించి మన గ్రామ పంచాయతీకి పంపించి మన గ్రామ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కౌవులే యాదగిరి వెంకటాపూర్ గ్రామప్రజలందరికి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరిని సస్పెండ్ చేసిన నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్

-పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న...
-మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి...
-జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపెల్లి ఉమా లను....
-కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు...
-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తెలిపారు...

నర్సంపేట నవంబర్ 29 తెలంగాణ పత్రిక



గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు తక్కళ్లపెల్లి ఉమా లను, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి నేడు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నేటి నుండి వీరికి కాంగ్రెస్ పార్టీతో గాని, పార్టీ కార్యకలాపాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు..

## ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించండి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
-ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 29:(తెలంగాణ పత్రిక):-

జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నారని, ప్రజల సంక్షేమ కోసం ఎర్రజెండా పని చేస్తుందని చెప్పారు. గ్రామ స్థాయిలో జరిగే ఎన్నికలో అభ్యర్థి గుణ గుణాలు చూడాలన్నారు..నీతి నిజాయితీతో ఉండే నాయకులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతరం అందుబాటులో ఉండే నాయకులను గేలిపించాలని, అలాంటి వారు కేవలం ఎర్రజెండా పార్టీలోనే ఉంటారన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. వేలం పాటలో సర్పంచుల పదవులు పొందాలని చూస్తున్నారని అలా చేస్తే గ్రామాల అభివృద్ధి కుంటూపడుతుందన్నారు. బలం ఉన్నచోట సిపిఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. కలిసొచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, రవి నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, కే రమేష్, చౌగాని వెంకన్న, పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నంద్యాల వేణుధర్రెడ్డి సుకన్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ప్రతి రైతుకు యూరియా అందేలా పక్కా ప్రణాళిక
-యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ వినియోగించాలి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక )





జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందేలా పక్క ప్రణాళిక రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.శనివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత ఏడాది కంటే 7 నుంచి 8 వేల మెట్రో టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగినప్పటికీ వానాకాలం సమయంలో యూరియా సమస్య ఉత్పన్నమైందని, తనిఖీల లో 4 డీలర్ల షాప్ లోను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. యాప్ ద్వారా రైతులు పద్ధతి ప్రకారం సాగు చేసే పంటల ఆధారంగా యూరియా అమ్మకాలు జరపాలని తెలిపారు.రైతులు సాగు చేస్తున్న పంట, ఎంత యూరియాఅవసరం అవుతుంది , ఇప్పటి వరకు ఎంత యూరియా కొనుగోలు చేశారు, ఇంకా ఎంత అవసరం ఉంది వంటి వివరాలు యాప్ లో నమోదవుతాయని అన్నారు. రైతు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా ఈ యాప్ ద్వారా నియంత్రించే అవకాశం ఉందన్నారు. ఎరువుల డీలర్లు తప్పనిసరిగా యూరియా విక్రయం సమయంలో ఈ యాప్ వినియోగించి యూరియా అమ్మకం వివరాలను వీటిలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సమస్య యాప్ ద్వారా తొలగిపోతుందన్నారు .యాసంగి సీజన్ కు అవసరమైన మేర యూరియా పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉందని, ప్రతి ఒక్క రైతుకు యూరియా చేరేందుకు ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా వినియోగించుకొని రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని,యాప్ వినియోగించని డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పిడిఏ అంజని,యూరియా డీలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ కూల్చివేతపై బీఆర్ఎస్ VS కాంగ్రెస్ - రాజకీయ రచ్చ!

-డ్యామ్ తాగునీరు మరియు యాసంగి సాగునీటి అవసరాలను తీరుస్తుండేది.
-యాసంగికి నీటి కష్టాలు తప్పవని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.
-చెక్ డ్యాం ను మరమ్మత్తులు చేయాలని రైతుల ఆవేదన

హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పెద్దపల్లి జిల్లాల సరిహద్దులోని జమ్మికుంట మండలం తనుగుల సమీపంలో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ ధ్వంసం కావడం ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఈ ఘటనపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై మరొకటి తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి.

**బీఆర్ఎస్ ఆరోపణలు :**

ఇసుక మాఫియా ఈ చెక్ డ్యామ్‌ను బ్లాస్టింగ్ (పేలుడు పదార్థాలతో) చేసి ధ్వంసం చేసిందని ఆరోపించారు. పాలక కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతోనే ఇసుక మాఫియా చెలరేగిపోయిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

**కాంగ్రెస్ ఆరోపణలు :**

ఈ చెక్ డ్యామ్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారని, నాణ్యత లోపం కారణంగానే అది కూలిపోయిందని కాంగ్రెస్ నాయకుల ఆరోపణ. బిఆర్ఎస్ పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడంతోనే ఈ చెక్ డ్యామ్ కూలిపోయిందని ఆరోపించారు. మొత్తంగా, ఈ చెక్ డ్యామ్ కూల్చివేత రైతులను ఆందోళనకు గురి



చేయడమే కాకుండా, అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ యుద్ధానికి దారితీసింది. ప్రభుత్వం నిజానిజాలు తేల్చి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటుందో లేదో అని ప్రజలలో చర్చనీయంగా మారింది.

## సాత్ నెంబర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి రాథోడ్ రమేష్ నామినేషన్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 29 :-



సాత్ నెంబర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి రాథోడ్ రమేష్ నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ యువత, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, ముస్లిం మహిళలు, ముస్లిం గ్రామ పెద్దలు, మరాఠా యువత, మరాఠా పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని రాథోడ్ రమేష్ తెలిపారు. గ్రామంలో రోడ్లు, తాగునీరు, శుభ్రత, వెలుతురు, యువతకు అవసరమైన సదుపాయాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీర్చేందుకు కృషి చేస్తానని. తన నామినేషన్‌కు భారీగా హాజరై మద్దతు తెలిపిన గ్రామ పెద్దలు, యువ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సై జాబ్ కి విఆర్ఎస్ తీసుకొని సర్పంచ్ గా గ్రామం సేవ కోసం పులి వెంకటేశ్వర్లు

కోదాడ : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



గ్రామం కోసం అభివృద్ధి కోసం పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో పోలీస్ జాబ్ కు (విఆర్ఎస్) అందజేసి స్వగ్రామమైన తల్లి లాంటి ఊరికి సేవ చేయాలని ఎస్సై జాబు వదిలి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేయనున్నారు. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైగా చేస్తున్నటువంటి పులి వెంకటేశ్వర్లు కోదాడ మండలం గుడిబండ గ్రామానికి సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఎస్సైగా ఐదు నెలలు సర్వీసు ఉండగానే సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు విఆర్ఎస్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నత అధికారులు అతన్ని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# నంది కంది ఆలయ నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

-నక్షత్రాకార లేఅవుట్, నిష్పత్తులు -శిల్ప వైభవంపై అధ్యయనం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక





సంగారెడ్డి జిల్లాలోని చారిత్రాత్మక నంది కంది ఆలయాన్ని హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొదటి సంవత్సరం విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఆలయ నిర్మాణ శైలి, శిల్ప కళా వైభవాన్ని అధ్యయనం చేయడం, ప్రత్యక్ష స్కెచింగ్ చేయడం ఈ విహారయాత్ర ప్రధాన ఉద్దేశ్యంగా ఉన్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, సందీప్ కాసిన పర్యవేక్షణలో విద్యార్థులు ఆలయ నక్షత్రాకార లేఅవుట్, దాని నిష్పత్తులు, శిల్పాల్లోని సూక్ష్మతలను సమగ్రంగా పరిశీలించారు. ఆచరణాత్మక స్కెచింగ్ ద్వారా వివరాలను గమనించే శక్తి, డిజైన్ అవగాహన, డాక్యుమెంటేషన్ నైపుణ్యాలు మెరుగుపడేలా మార్గనిర్దేశం చేశారు. విలక్షణమైన రేఖాగణిత నిర్మాణం, అద్భుతమైన రాతి శిల్ప సాంకేతికతకు ప్రసిద్ధి చెందిన నంది కంది ఆలయం, భారతీయ సాంప్రదాయ వాస్తుశిల్పంలోని రూపు నిర్మాణఅలంకార సమన్వయాన్ని అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు ఆదర్శ వేదికగా నిలిచింది. ఇటువంటి క్షేత్ర అధ్యయనాలు విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడమే కాక, వారసత్వ కట్టడాల పట్ల గౌరవం, అవగాహన మరింతగా పెంపొందిస్తాయని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల స్కెచులు ఆలయ నిర్మాణ సారాన్ని ప్రతిబింబించడమే కాక, తరగతి గది పాఠాలను వాస్తవ ప్రపంచ అనుభవాలతో అనుసంధానించాయి.

# దీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ నిరాహార దీక్షను స్మరించిన బీఆర్ఎస్ నాయకులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక మలుపు తీసుకువచ్చిన 'దీక్షా దివస్'ను పురస్కరించుకుని పటాన్‌చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. రామచంద్రపురం లక్ష్మీ గార్డెన్స్ నుండి బయల్దేరిన నాయకులు ముందుగా పటాన్‌చేరు ఐ.బి ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రధాన 'దీక్షా దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ప్రారంభించిన చారిత్రాత్మక నిరాహార దీక్షను స్మరించుకున్నారు. 2009 డిసెంబర్ 3న మొదలైన కేసీఆర్ దీక్ష తెలంగాణ ఉద్యమానికి నూతన దిశానిర్దేశం చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి చివరకు తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి మార్గం సుగమం చేసిందని గుర్తుచేశారు. ఈ దీక్ష తెలంగాణ ప్రజల ఐక్యత, ఆత్మగౌరవం, ఉద్యమ భావాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 'దీక్షా దివస్'ను నిర్వహించడం ద్వారా అమరవీరుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ఆవిష్కరించటం బీఆర్ఎస్ లక్ష్యమని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తోంటా అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారం వెంకటేష్ గౌడ్, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, యువజన అధ్యక్షుడు నర్సింహ, మైనారిటీ కార్యదర్శి గౌస్, మహిళా శాఖ



కార్యదర్శి జయశ్రీ, పటాన్‌చేరు బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రామచంద్రపురం అధ్యక్షుడు గోవింద్, అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, అజీముద్దీన్, కాటా సునీత రాజేష్ గౌడ్, విజయ, ప్రమీల, మహేష్, రాకేష్, వెంకట్ రెడ్డి, జకీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షే దిక్సూచి... కెసిఆర్ దీక్షతో తెలంగాణ సాకారం ...!

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 29:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో "దీక్షా దివస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె. పి. వివేకానంద్, ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి%–%ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి తెలంగాణ సాధనకు నేతృత్వం వహించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన మహా దీక్షను, ఉద్యమ పంథాను వారు మరలా ప్రజలకు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో



అత్యంత కీలక ఘట్టంగా నిలిచింది కేసీఆర్ చేపట్టిన 11 రోజుల నిరాహార దీక్ష అని. ఈ దీక్ష రాష్ట్రవ్యాప్తంగా జ్వాలల్లా వ్యాపించి, ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, కోట్లాది మంది ప్రజల్లో అసాధారణ ఐక్యతను నెలకొల్పిందని అన్నారు. ఆనాటి దీక్ష తోనే తెలంగాణ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన ప్రజా పోరాటానికి నాంది పలికిందని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ "వందల ఏళ్ల వివక్ష, అన్యాయాలను భరిస్తూ వచ్చిన తెలంగాణ ప్రజల గుండెల్లో ఆశ జ్వాలలు రాజేశింది కేసీఆర్ దీక్షతోనే అని, ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమయ్యే నాయకత్వాన్ని ఆయన అప్పట్లో చూపారని పేర్కొన్నారు. ఆ ఉద్యమ పంథానే నేటి రాష్ట్ర అభివృద్ధి



పథానికి బాటలు వేసింది" అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లపాటు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా మారాయని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ని మరొకసారి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం ప్రతి కార్యకర్త ధర్మమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరలా నినదించారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

-సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య – శ్రీనివాస్

ముధోల్:29నవంబర్(తెలంగాణ పత్రిక)

'నన్ను ఆశీర్వదించి గెలిపించండి.. అష్ట గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య – శ్రీనివాస్ కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య–శ్రీనివాస్ మాట్లాడుతూ మీ ఇంటి ఆడపడుచుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓ టేయండి.. మీ అందరిచల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. అష్ట గ్రామంలో తాను యువ నాయకునిగా సిసి రోడ్ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. గ్రామానికి నీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలనీలో గతంలో ట్యాంకర్ల చే నీటిని సరఫరా చేయించాలని పేర్కొన్నారు. పలు కాలనీల్లో సొంత నిధులతో బోరు మోటార్లను వేయించి శాశ్వతంగా పైప్ లైన్ వేయించడం జరిగింది. బస్టాండ్ లో మహిళలకు టాయిలెట్స్ కోసం సొంత ఖర్చులతో టాయిలెట్స్ లను నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు సహాయం చేసి పలువురి మన్ననలను పొందానన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పోచమ్మ నుండి స్మశాన వాటిక వరకు రూ. 30 లక్షల రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశానన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రాకున్నా ప్రతి పనిని సొంత పనిగా చేస్తూ ..గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద ఆడపిల్లలకు సొంత ఖర్చులతో పెళ్లిళ్లను చేయించినట్లు తెలిపారు. ఇటీవల గ్రామంలో శివాలయాన్ని నిర్మించారు. ఆలయానికి వెళ్లే రోడ్డుకు సొంత నిధులతో గ్రావెల్స్ రోడ్డును వేయించి గ్రామస్తులతో శభాష్ అనిపించుకున్నారు.



గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య భీమాను చేస్తానని అన్నారు. గ్రామంలో ఇటీవలే అనాధలైన ఇద్దరు పిల్లలను చేరదీసి ఆర్థిక సాయంతో పాటు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి వారికి విద్య, హాస్టల్ వసతిని కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికల్లో తనకు గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని రావుల లావణ్య – శ్రీనివాస్ కోరారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

-కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కూకట్‌పల్లి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు బీజం పడిందని జిహెచ్ఎంసి వివేకానందనగర్ 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా మాధవరంనగర్ కాలనీలోని డివిజన్ కార్యాలయం వద్ద శనివారం రోజాదేవి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నోఏళ్లుగా కష్టపడిన రానీ తెలంగాణను కేసీఆర్ ఉద్యమం నడిపించి ప్రజలందరికీ ఏకతాటిపైకి తీసుకువచ్చి దీక్షతో సాధించారన్నారు. తెలంగాణ ప్రజలు దీక్ష దివాస్ ను మర్చిపోలేని రోజు అని, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అలాంటి పరిస్థితులను తెలంగాణ ప్రజలకి చూపిస్తున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకునే విధంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, రామచందర్, రవీందర్ రావు, నరసింహారెడ్డి, మోహన్ రావు, బాబు, విక్రమ్, చిన్న, సోమేష్, అరవింద్, రవి, మోహన్ చారి, శ్రీనివాస్, జై, కుమార్, వెంకటేశ్వరరావు, సంతోష్, నవీన్, హరి, అనిల్, ప్రవీణ్, మల్లేష్, నవీన్ చారి, వెంకట్, మహేష్, మురళి, రాధిక, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# "వజ్జపల్లి తండా సర్పంచ్ అభ్యర్థిగా నామీనేషన్ వేసిన:సంధ్య-విజయ్ కుమార్

సదాశివనగర్, నవంబర్29(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండా సర్పంచ్ అభ్యర్థిగా సంధ్య–విజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో మరియు గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి నామినేషన్ వేసినట్లు తెలిపారు.మహిళలకు ప్రాదనత్య ఇస్తూ మహిళలు సైతం రాజకీయల్లో రావాలి ప్రజాసేవ చేయాలనీ లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు.

# పవన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన అలివ్ మిఠాయి అధినేత దొరరాజు

కూకట్‌పల్లి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ ను ఆవిష్కరించిన చందన పవన్ కుమార్ ను నగరంలో ప్రముఖ ఆలివ్ మిఠాయి అధినేత దొరరాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దొరరాజు మాట్లాడుతూ, దేశంలో తొలిసారిగా ప్రైవేట్ రంగంలో కమర్షియల్ రాకెట్ ను ఆవిష్కరించిన చందన పవన్ కుమార్ తెలుగు జాతిని గర్వపడేలా చేశారని కితాబిచ్చారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సత్తాచాటి పవన్ కుమార్ తెలుగు వారికి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చారని హర్షం వ్యక్తం చేశారు.

# భారీ ర్యాలీతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ నామినేషన్

... ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా.

..... ప్రజా రంజక పాలనలో ప్రజా అభ్యుదయమే ధ్యేయంగా పనిచేస్తా

రాజేంద్రనగర్ ప్రతినిధి,నవంబర్ 29 తెలంగాణ పత్రిక.



ప్రజా రంజక పాలనలో అభివృద్దే ధ్యేయంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్భారీ జన సమూహంతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు యాదవ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా భారీ జన సమూహంతో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీతో గ్రామస్తులతో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గడ్డం శేఖర్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నర్కుడలో మాజీ ఉపసర్పంచ్ గా ఉన్న తన అనుభవం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అనుభవ పరిజ్ఞానం కలిగి ఉండడంతో గెలుపు పై గెలుపు ధీమా వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో గడ్డం విజయలక్ష్మి శేఖర్ యాదవ్, శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, సంపత్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, పాండు యాదవ్, మహేష్ ముదిరాజ్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ దీక్ష దివస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 29



తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి మెట్టుగా కేసిఆర్ చేపట్టిన తెలంగాణ దీక్ష దివస్ పురస్కరించుకొని,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలంగాణ తల్లికి పూలమాల వేసి,కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం అమరుల సంస్మరణార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అబ్బాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చెవుల రవీందర్,పాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీక్ష దివస్‌ను విజయవంతం చేశారు.

# భాస్కర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్"

## కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 29:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన నవంబర్ 29 దీక్షా దివస్ కార్యక్రమానికి 200 కార్లలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లి సమావేశ%శీ% లో పాల్గొన్నారు. కెసిఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ మిర్యాలగూడ బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నల్లగొండ దీక్షా దివస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ వాహన శ్రేణిని మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి.మగ్దూం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి. మజీద్, ఎండి.షోయబ్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గ ప్రసాద్, ముబిన్, జహంగీర్ ,బొడ్డు నందకిషోర్, ఎలుగుబెల్లి నాగరాజు, జన్నపాల కిరణ్, రెడబోతు సంతోష్ రెడ్డి, సాదినేని స్రవంతి శ్రీనివాసరావు, సాదినేని నాగేశ్వరరావు, సందేశ్ అంజన్ రాజు, రమావత్ చంటి నాయక్, ఐల వెంకన్న గౌడ్, కోల నాగరాజు, ఐలేని రామకృష్ణ, నరేష్, బంటు నాగయ్య, ధరావత్ సీతారాం నాయక్, దశరు నాయక్, రవి నాయక్, తిరుమలగిరి వజ్రం, అన్నపర్తి గంగాధర్, నూనె రవికుమార్, వడ్డేపల్లి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎర్రమళ్ళ దినేష్, కుర్ర చైతన్య, పద్మ శెట్టి కోటేశ్వరరావు, వింజం శ్రీధర్, కొమ్మన పట్టాభిరామ్, పందిరి వేణు, కంచి సత్యనారాయణ, గంగుల బిక్షం యాదవ్, మస్తాన్, దోనేటి సైదులు, లింగంపల్లి చిరంజీవి, ఖలీల్, కనకయ్య ,ద్రైద వెంకటేష్, కోల రామస్వామి, బలేంఆయోధ్య, అశోక్, నేరేళ్ల శివ, బంటు దుర్గయ్య, నాగరాజు, నర్రా ముకేష్ చౌదరి, గయాజ్, ఆసిం, ఇమ్రాన్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ మాదిగ లాయర్స్ ఫెడరేషన్.



కోదాడ : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలో ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని జాతీయ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం మాదిగ, లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల వీరేష్ కుమార్ పరామర్శించారు. కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజేష్ తల్లి లలితతో మాట్లాడి రాజేష్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కర్ల రాజేష్ మృతిపట్ల రాజేష్ కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నామని, రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మాదిగ జర్నలిస్టులో కుటుంబానికి అండగా నిలిచి వారి తరపున పోరాడతామని ఈ సందర్భంగా తెలిపారు. రాజేష్ మృతికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి డప్పు మల్లయ్య, దావీదు, మోష, విశ్వనాథ్, కాశెట్టి కుమార్, సిద్దు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు,వడ్డేపల్లి కోటేష్, ఏపూరి సత్యరాజు,కుక్కల కృష్ణ , బచ్చలకూరి వెంకన్న, మేరిగా రామారావు, సోమపంగు సురేష్, జంగంపల్లి శ్రీను, పాముల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29:



ఈనెల 28న శుక్రవారం నాడు ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఏన్కూరు గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. విద్యార్థులు సాయి మొగల, రాకేష్, జగదీష్ లు అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు.గురుకుల పాఠశాలలో విభాగంలో జిల్లాలో మొత్తం 18 పాఠశాలలు పాల్గొనగా ఏన్కూరు ద్వితీయ స్థానం సాధించింది. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ శివకుమార్ ను ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు




-మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలో 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ నేతృత్వంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సుమారు 18 పాఠశాలలకు చెందిన రెండువేల మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, 8, 9, 10వ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన 180 మంది విజేతలకు పటాన్చెరువు జేపీ లయన్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. అదే సందర్భంగా రాజ్యాంగం, పౌరహక్కులు, బాధ్యతలపై అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు, సంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీరాములు, లా %ఒ% ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి, షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి నాయకులు రుద్రారం శంకర్, సిపిఐ నాయకులు ప్రకాశ్ రావు, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ ప్రవీణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ %ఒ% అడ్వకేట్ మామిళ్ల కిషన్ కుమార్, ఉపాధ్యాయులు సాయి తేజ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ నియోజకవర్గ సభ్యులు చంద్రశేఖర్, అడ్వకేట్ విజయ్ కుమార్, మహేష్, రిటైర్డ్ ఆర్మీ ఎన్.ఎస్.జి కమాండో మున్నా తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ నామినేషన్ ర్యాలీకి ఊరంతా ఒక్కటై అపార స్పందన

-పటాన్‌చెరు వరకు భారీగా నిర్వహించిన ర్యాలీ ు
-నాయకులు, ప్రజలు, కార్యకర్తల ఉత్సాహం హర్షణీయం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక





పటాన్‌చెరు మండలంలోని నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ నామినేషన్ ర్యాలీ శుక్రవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా, సందడి మధ్య నిర్వహించబడింది. నందిగామ గ్రామం కేంద్రం నుండి పటాన్‌చెరు మండల కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీకి గ్రామ ప్రజలు, యువత, మహిళలు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు అప్రతిహతంగా చేరి భారీ విజయవంతం చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులన్నీ ర్యాలీతో కిక్కిరిసిపోయాయి. హారతులు, జైకారాలు, డప్పుల నినాదాలతో ర్యాలీ ఉత్సవ వాతావరణం సృష్టించింది. గ్రామ పెద్దలు విక్రమ్ గౌడ్‌ను ఆశీర్వదిస్తూ, తమ గ్రామ అభివృద్ధికి ఆయన విజయం అవసరమని అభిప్రాయపడ్డారు. యువత భారీగా బైక్ ర్యాలీతో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం ర్యాలీకి మరింత రంగులు చేర్చింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ప్రత్యేకంగా నందిగామ గ్రామానికి రావడంతో గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. విక్రమ్ గౌడ్‌తో కలిసి మండల కార్యాలయానికి చేరిన కాట శ్రీనివాస్ గౌడ్, నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “నందిగామ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే విక్రమ్ గౌడ్ వంటి యువ నాయకులు అవసరం. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటి సమస్యలు, రహదారుల విస్తరణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది” అన్నారు. విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, “గ్రామం అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి ఇంటి సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. నాపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను కృషి చేస్తాను” అని తెలిపారు. నామినేషన్ ర్యాలీ ముగిసిన అనంతరం కార్యకర్తలు ఆనందోత్సాహాలతో నినాదాలు చేస్తూ తమ అభ్యర్థి విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ శ్రేణులతో భారీగా తరలి వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన మల్చలం లక్ష్మి లింగమయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరి గూడ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్చలం లక్ష్మి లింగం బాణాసంచా కాల్చి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేశారు. గ్రామ సర్పంచిగా తనను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మునగల మహేష్, పొగాకు మల్లేష్ పొగాకు సిద్దులు, మన్నే ప్రవీణ్, బక్క అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి బాధ్యతలు స్వీకరించిన వేల్పుల విజేత మేడంని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్పీఆర్డీ నాయకులు

(తెలంగాణ పత్రిక నవంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ నూతన జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వేల్పుల విజేత మేడంని గురువారం రోజు ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు దోనవన్ నాగరాజు నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ కూడా పాల్గొని, వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అధికారితో సవిస్తరంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆర్. సైదులు, లక్ష్మీదేవి, ఉపేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. కొత్త అధికారి నాయకత్వంలో వికలాంగుల సంక్షేమం మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని ఈ సందర్భంగా నాయకులు వ్యక్తం చేశారు.

## కొడిమ్యాలలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు








కొడిమ్యాల నవంబర్ 29. తెలంగాణ పత్రిక.

?జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. ఆయన మార్గదర్శకాలను అనుసరించి, శుక్రవారం (తేదీ: 28-11-2025) కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ. (సబ్-ఇన్‌స్పెక్టర్) సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.?కీలక ప్రాంతాల్లో తనిఖీలు కొడిమ్యాల గ్రామ బస్టాండ్ పరిసరాలు, అంగడి బజార్తో పాటు ఇతర ముఖ్య ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.?డాగ్, బాంబ్ స్క్వాడ్ వినియోగం: ఈ తనిఖీలలో బాంబు గుర్తింపు బృందం తో పాటు, డాగ్ స్క్వాడ్లోని ప్రత్యేక శిక్షణ పొందిన శునకాన్ని వినియోగించారు. ముఖ్యంగా, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను గుర్తించడంపై దృష్టి సారించారు.?ప్రధాన లక్ష్యం: ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడం, శాంతి భద్రతలను పరిరక్షించడం, ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల వ్యసనం నుండి కాపాడి, వాటి అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్షా దివాస్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 29

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఆధ్వర్యంలో దీక్ష దివస్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,పాక్స్ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్ లు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరామిక్స్ నుండి మున్సిపాలిటీకి రూ.6,90,058 ఆస్తి పన్ను చెల్లింపు



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక

బొల్లారం మున్సిపాలిటీకి ఆస్తి పన్నుల చెల్లింపులో భాగంగా సిరామిక్స్ కంపెనీ వారు రూ.6,90,058 మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ కంపెనీ యజమాన్యాన్ని అభినందిస్తూ, ఇతర ట్యాక్స్ పేయర్స్ కూడా పెనాల్టీలు పడకుండా సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి నగదు ఆదా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి టీ. నర్సింహులు, మేనేజర్ మల్లికార్జున స్వామి, వార్డ్ ఆఫీసర్ (ఆర్ఐ) నయీం, బిల్ కలెక్టర్ రాయుడు, క్యాషియర్ రఘు, కంప్యూటర్ ఆపరేటర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కందసామి కంజీవరం పట్టు చీరల నూతన వస్త్రాలయ ప్రారంభోత్సవం ప్రముఖుల సందడి

(తెలంగాణ పత్రిక నవంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు నగరంలో కందసామి కంజీవరం పట్టు చీరల ఆధ్వర్యంలో నూతన వస్త్రాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ప్రాంతీయ ప్రజలు, వ్యాపార ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా వేడుకకు ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. శాస్త్రోక్త పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ప్రారంభోత్సవ వేడుక భక్తిశ్రద్ధల నడుమ ఎంతో వైభవంగా సాగింది.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కాపా శేఖర్ మోత్కూరి శ్రీనివాసరావు, మేయర్ పూనకల్లు నీరజ, కర్నాటి రమాదేవి, పునకొల్లు పృథ్వి హాజరై యజమానిని అభినందించారు. కొత్తగా ప్రారంభించిన ఈ వస్త్రాలయం ప్రజలకు ఉత్తమమైన కంజీవరం పట్టు చీరలు మరియు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు సాధించాలని అన్నారు.యజమానులకు వ్యాపారం అభివృద్ధి చెందాలని, మరింత విస్తరణ సాధించాలని ప్రముఖులు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ కొత్త వస్త్రాలయం ప్రారంభం తమ ప్రాంతంలో వ్యాపారోత్సాహాన్ని పెంచుతుందని, మహిళలకు ఉత్తమమైన పట్టు చీరలు అందుబాటులోకి రావడం సంతోషకరం అని అభిప్రాయపడ్డారు.ప్రారంభోత్సవం పూలతోరణాలు,




మంగళవాద్యాలు, భక్తి సంగీతంతో ఎంతో సందడిగా, ఆనందభరితంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది.

# పట్నం శ్రీచైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ

ఇబ్రహీంపట్నం నవంబర్ 29( తెలంగాణ పత్రిక ):

-ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని మంచాల రోడ్డులోని శ్రీచైతన్య స్కూల్‌లో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురునానక్ యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రఘువీర్ నర్సింగ్ ముఖ్య అతిథిగా హాజరై నాసా కిట్స్‌ను విద్యార్థులకు అందజేశారు. తెలంగాణ శ్రీచైతన్య స్కూల్స్ చైర్మన్ యం. శ్రీధర్,డైరెక్టర్లు శ్రీవిద్య,ఏజీయం పి వెంకట్ గౌడ్ ల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ రఘువీర్ నర్సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పిల్లలతో సాన్నిహిత్యంగా మాట్లాడుతూ, స్పేస్ సైన్స్‌కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలతో వారిలో పరిశోధనాత్మక భావాన్ని రేకెత్తించారు.






భవిష్యత్తులో భారతదేశం నుంచి మరిన్ని శాస్త్రవేత్తలు వెలుగులోకి రావాలని,అందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీచైతన్య సంస్థ నుంచి ఇంజనీర్లు,డాక్టర్లు,ఐఏఎస్ అధికారులు సహా అనేక మంది ప్రతిభావంతులు వెలువడుతున్నారని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రపట్ల ఆసక్తి పెంపొందించేందుకు, దేశ అభివృద్ధికి తోడ్పడే శాస్త్రవేత్తలను తయారుచేసేందుకు నాసా కిట్‌ల వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని చెప్పారు. హైస్కూల్ కోఆర్డినేటర్ డి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుండి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యం శ్రావణి,హైస్కూల్ డీన్ కె ప్రవీణ్,సీ-బ్యాచ్ ఇంఛార్జి శ్రీనివాస్, స్కూల్ నాసా ఇంఛార్జి శశికాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని వెల్లడి**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 29, తెలంగాణ పత్రిక

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉంటూ, సమిష్టి నిర్ణయం ద్వారా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అది ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. అయితే అందుకు భిన్నంగా డబ్బుల ప్రలోభాలు చూపి, భయ భ్రాంతులకు గురి చేసి బలవంతంగా ఏకగ్రీవాలు చేయించే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు. ఇది ఎన్నికల వ్యవస్థకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు అని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని అన్నారు. ఈ తరహా సంప్రదాయానికి చరమగీతం పాడుతూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏకగ్రీవాల విషయంలో నూతన నియమ నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఏకగ్రీవ ఎన్నిక అని నిర్ధారణ చేయడానికి ముందు "తప్పనిసరి ధృవీకరణ" విధానాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ఏకగ్రీవాల వెనుక ఎలాంటి అంశాలు దాగి ఉన్నాయి అన్నది పరిశీలించేందుకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని, పోటీలో మిగిలి ఉన్న ఏకైక అభ్యర్థితో పాటు, పోటీ నుండి తప్పుకున్న అభ్యర్థుల నుండి లిఖిత పూర్వకంగా డిక్లరేషన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. తమను ఎవరూ బెదరించలేదని పోటీ నుండి వైదొలగిన వారు, తాను ఎవరినీ బలవంత పెట్టలేదని పోటీలో మిగిలిన ఏకైక అభ్యర్థి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వాటిని జిల్లా ఎన్నికల అథారిటీ క్షుణ్ణంగా పరిశీలించి, సమిష్టి నిర్ణయంతో ఏకగ్రీవం అయ్యిందని నిర్ధారణ చేసుకుని నో అబ్జెక్షన్ లెటర్



ఇస్తారని, ఆ తరువాతే ఏకగ్రీవ ఎన్నిక ఫలితాన్ని ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏకగ్రీవం చేసినట్లు నిర్ధారణ జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సదరు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేసే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నిక, ప్రతి గెలుపు ప్రజల అభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింబించేలా ప్రజాస్వామ్య పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.

# నూతనంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం కాబడిన శ్రీ నాగండ్ల దీపక్ చౌదరిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన- వాలబోయిన

(తెలంగాణ పత్రిక నవంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ" శ్రీ తుమ్మల నాగేశ్వర ఆశీస్సులు మరియు పార్టీ అధిష్టానం పెద్దల ఆశీస్సులతో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం కాబడిన శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి ని వారి స్వగృహములో ఈరోజు ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కండువతో సత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లుదుర్గ భవాని ముదిరాజ్ నూతన నగర పార్టీ అధ్యక్షులు దీపక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో 58వ డివిజన్ ముఖ్యులు మరియు పెద్దలు మున్నేన జగన్, పాలడుగు నాగేశ్వరరావు, కందుకూరి వెంకటేశ్వర్లు, జల్లా నాగరాజు, పాలకి వెంకటాచారి, పింగళి రమ్య, మామిడాల బేబీ, బుర్రి వెంకటేశ్వర్లు, పసుపునూటి రవికుమార్, కాసాని కూచేలుడు, ముత్యం సూర్య, షేక్ బాబా, లింగం ఉపేందర్,



మంజుల శేఖర్, కమటం వెంకన్న, పాల్వాయి సుధాకర్, షేక్ మల్సూర్, ఏ మహేష్, పల్లపు సీతయ్య, పాల్వాయి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు కమ్యూనిటీ హాల్

**-కార్పొరేషన్ నుండి కోటి రూపాయలు ఏర్పాటుచేసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 29 తెలంగాణ పత్రిక

నాచారంలోని సీనియర్ సిటిజన్స్ వారి కోసం ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది ఇదే విషయమై నాచారం వార్డ్ ఆఫీసు నుండి బాబా నగర్ వెళ్లే దారిలో ఇదివరకు ఉన్నటువంటి ప్రభుత్వ మరుగుదొడ్ల స్థానంల పిల్లర్లు నిర్మించి వదిలివేసిన భవనము పూర్తిచేయాలని సీనియర్ సిటిజెన్లు కోరడం జరిగింది ఈ సీనియర్ సిటిజన్స్ భవనం నిర్మాణం కొరకు సుమారు 45 లక్షల రూపాయలు కార్పోరేటర్కు ప్రత్యేకంగా కేటాయించిన కోటి రూపాయల నిధులను నుండి మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ ను సీనియర్ సిటిజెన్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి అప్పటికప్పుడు అధికారులకు లెటర్ ఇవ్వటం జరిగింది కోటి రూపాయల కార్పోరేటర్ నిధులలో సీనియర్ సిటిజన్ భవనంతో పాటు అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవన నిర్మాణము భవాని నగర్ రోడ్ నెంబర్ 5 లో ఉన్న ఖాళీ స్థలంలో మహిళా భవన్ నిర్మాణం కొరకు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పి



సాయిబాబా జి శ్రీశైలం, ఆర్ఎల్లేష్,ఈయాదయ్య ,వి నాగేశ్వర్ రావు ,వి నాగరాజ్ ,జి యాదగిరి, ఆర్ జగన్నతం ,జె సుబ్బా రావు ,యల్ సుదర్శన్,టీ వీరాంజనేయులు నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష దివాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 29 తెలంగాణ పత్రిక



ఉప్పల్లో దీక్ష దివస్ బి ఆర్ ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ మెయిన్ రోడ్డు వరంగల్ హైవేలో ఘనంగా దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పూడూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి పదహారేళ్ల పూర్తవుతున్న సందర్భంగా ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులను బి ఆర్ ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు కేసీఆర్ సారథ్యంలో ఉద్యమకారులు చేసిన పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బి ఆర్ ఎస్ నేతలు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు కార్యకర్తలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు

## నామినేషన్ వేసిన మాజీ సర్పంచ్

చందుర్తి, నవంబర్ 29,తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ నామినేషన్ వేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,అతి పిన్న వయసులోనే అడవి బాట పట్టి ప్రజల హక్కుల కోసం పోరాడడని తెలిపాడు . కొన్ని సంవత్సరల క్రితం జనజీవన స్రవంతిలో కలిసి 2006 లో భారీ మెజారిటీ తో సర్పంచ్ గా కిష్టంపేట కు పలు సేవాలు అందించనన్నారు. పుట్టిన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతో,గ్రామ ప్రజలకు న్యాయం చేస్తానని సర్పంచ్ బరిలో దిగానన్నారు. అడవి బాట పట్టి ఎన్నో పోరాటాలు చేసి ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేయడానికి ప్రజా క్షేత్రంలో కి అడుగు పెట్టానన్నారు. గ్రామాభివృద్ధి ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన అనే లక్ష్యాలతో ముందుకు వస్తున్న నన్ను అభ్యున్నతి కోసం ప్రతి ఓటు ఆయుధంగా ఇవ్వాలని కోరాడు. రమేష్ విజయం సాధించాలని, కిష్టంపేట గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందించాలని పలువురు కోరుతున్నారు.

## శబరిమల వరకు పాదయాత్ర వెళ్లి దిగ్విజయంగా వచ్చిన స్వాములకు ఘన సన్మానం

**-1200 కిలోమీటర్లు,36 రోజులు పాదయాత్ర**

ఇబ్రహీంపట్నం నవంబరు 29 (తెలంగాణ పత్రిక):



-ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కేరళ రాష్ట్రంలోని శబరిమల వరకు పాదయాత్రగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని దిగ్విజయంగా వచ్చిన స్వాములకు రాయపోల్ ప్రధాన గురుస్వామి గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం ఇదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ముకునూర్ గ్రామానికి చెందిన శీలోజు రాము గురుస్వామి,నేర్రపల్లి గ్రామానికి చెందిన రాజు గురుస్వామి,తాళ్లపల్లిగూడ గ్రామానికి చెందిన రంగోలి అరుణ్ కుమార్ (బన్నీ),రాయపోల్ గ్రామం గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానానికి చెందిన మాదాసు రాకేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేర్రపల్లి సన్నిధానం,ముకునూర్ సన్నిధానం,తాళ్లపల్లి గూడ సన్నిధానం,రాయపోల్ గంగాదేవి పెద్దమ్మ తల్లి సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆడెల్లి పోచమ్మ ఆలయ స్థలాన్ని కాపాడాలని వినతి

ముధోల్:28నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని నయాబాది కాలనీలో ఉన్న అడెల్లి పోచమ్మ ఆలయ స్థలం కబ్జాకు గురికావడంతో ఆలయ స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు శనివారం తహసీల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడెల్లి పోచమ్మ ఆలయంలో మా పూర్వీకుల నుండి ప్రతి సంవత్సరం ఊర పండుగను ఘనంగా జరుపుకుంటామన్నారు. కొద్ది రోజుల నుండి కొందరు వ్యక్తులు ఆలయానికి వెళ్లే దారిలో షెడ్డు నిర్మాణం చేసి కబ్జా చేశారని పేర్కొన్నారు. కబ్జాకు గురైన దారిని సర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ప్లాట్లను కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సుజాత, సాగర, గంగామణి, సరస్వతి,గంగా, లక్ష్మి తోపాటు కాలనీవాసులు తదితరులున్నారు.

## సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన మాజీ ఎంపిటిసి

చందుర్తి, నవంబర్ 29,తెలంగాణ పత్రిక.



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ మాజీ ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల శనివారం కుటుంబ సభ్యులతో మరియు గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి నామినేషన్ వేస్తున్నట్లు దేవరాజు మంజుల తెలిపారు. సామాన్యులకు ప్రాధాన్యత ఇస్తూ, మహిళలను చైతన్య పరుస్తూ,యువత రాజకీయల్లోకి రావాలి ప్రజాసేవ చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్న కలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## జగిత్యాల జిల్లా స్థాయిలో కొడిమ్యాల మోడల్ స్కూల్‌కు 2వ స్థానం

-చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

కొడిమ్యాల నవంబర్ 29.తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ‘చెకుముకి సైన్స్ సంబరాలు - 2025’ టాలెంట్ టెస్ట్‌లో కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.కె. అశ్విని, వి.అక్షర, బి.సహస్రలతో కూడిన బృందం ద్వితీయ స్థానం (2వ స్థానం) లో నిలిచింది.?ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బి. లావణ్య. చెకుముకి కో-కన్వీనర్ శ్రీ నిషాని మహేందర్ శుక్రవారం తెలియజేశారు.?ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. లావణ్య. మాట్లాడుతూ, విజయం సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు తమలో పోటీ తత్వాన్ని పెంపొందించుకుని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్, తబస్సుమ్, శ్రీధర్, ఇతర ఉపాధ్యాయులు రాజేశం, రమణ, శరణ్య, ప్రమోద, శిరీష, మల్లేశం,భాగ్యలక్ష్మి, రోహిణి, సౌజన్య, అంజలి, సత్యానందం, అనూప్, అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత స్మశాన వాటిక కబ్జా, అధికారులకు వినతి

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 29.బోధన్ పట్టణం :



బోధన్ పట్టణంలో స్థానిక ఒక ప్రవేట్ వ్యక్తి.తను కొనుగోలు చేసిన పొలానికి దారి ఏర్పాటు కు స్మశాన వాటిక సమాధులను మొరంతో కప్పి వేసి వ్యాపార షెడ్డు నిర్మాణం చేపట్టాడని స్మశాన వాటిక స్థలము కబ్జా గురైనట్టు 16 వార్డ్ దళిత ప్రజలు స్థానిక సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు శనివారం రోజున ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు మాట్లాడుతూ ఎస్సీ స్మశాన వాటిక కబ్జాకు గురైన స్థలాన్ని పూర్తిగా రెవెన్యూ అధికారులు పరిశీలించి అందులో వేసిన షెడ్డును తొలగించి కబ్జా స్థలాన్ని తిరిగి ఇప్పించాలని దళిత ప్రజలు కోరినారు

## పోతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధర్మపురి స్వప్న జలంధర్ నామినేషన్ దాఖలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29



జగిత్యాల జిల్లా కథలాపూర్ పోతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధర్మపురి స్వప్న- జలంధర్ పోతారం గ్రామం నుండి 100 మందితో ర్యాలీగా వెళ్లి తండ్రియాల గ్రామంలో ఉన్నటువంటి నామినేషన్ కేంద్రం వద్ద నామినేషన్ దాఖలు చేశారు ధర్మపురి స్వప్న -జలంధర్ మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఊరు అభివృద్ధికి పాటుపడతానని ప్రగతి పథంలో గ్రామాన్ని ముందు ఉంచుతానని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధర్మపురి స్వప్న-జలంధర్ పేర్కొనడం జరిగింది గ్రామ ప్రజలు భారీ మెజార్టీ గెలిపిస్తారని అభ్యర్థించడం జరిగింది

## ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యాగండ్ల రమేష్ గౌడ్ నామినేషన్ దాఖలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29



జగిత్యాల జిల్లా కథలాపూర్ ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యాగండ్ల రమేష్ గౌడ్ ఇప్పపెల్లి గ్రామం నుండి తండ్రియాల గ్రామంలో ఉన్నటువంటి నామినేషన్ కేంద్రం వద్ద నామినేషన్ దాఖలు చేశారు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఊరు అభివృద్ధికి పాటుపడతానని ప్రగతి పథంలో గ్రామాన్ని ముందు ఉంచుతానని ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు వెళ్తానని అదేవిధంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని యాగండ్ల రమేష్ గౌడ్ పేర్కొనడం జరిగింది

# బూర్గుపల్లి లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

-26 ద్విచక్ర వాహనాలు సీజ్.

-500 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం.

భీమారం, నవంబర్ 29, తెలంగాణ పత్రిక:



పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శనివారం రోజున కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిదంగా జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ మరియు ఎస్సై లు భీమారం, కోటపల్లి, జైపూర్, చెన్నూర్ మరియు పోలీస్ సిబ్బంది మరియు ఎక్సైజ్ శాఖ తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలతో మాట్లాడటం లో భాగంగా, సరైన వాహన పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి అదేవిధంగా ఒక ఇంటిలో అక్రమంగా విక్రయిస్తున్న 5 లీటర్ల లిక్కర్‌ను ఐఎంఎఫ్ఎల్ మరియు 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని మరియు 500 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు దృష్టిలో వుంచు కొని గ్రామస్తులకు తగు సూచనలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని ఏసీపీ సూచించారు. ప్రజలు సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్, భీమారం, జైపూర్, చెన్నూర్, కోటపెల్లి ఎస్ఐ లు మరియు ఎక్సైజ్ ఎస్సై లు శంకర్, మనీషా రాథోడ్ మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు దోమతెరలు ఏర్పాటు చేయాలి

-వలస సుభాష్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక

హుస్నాబాద్. నవంబర్ తెలంగాణ పత్రిక.30



కరీంనగర్ నగర లోని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర గవర్నర్ చే అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ నేత విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ చలి బాగా ఉంది కాబట్టి ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు దోమతెరలు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నట్టు ఆయన తెలిపారు మన రాష్ట్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక బాల కార్మికుల నిర్మూల కోసం బాల్యవివాల నిర్మల కోసం నిరంతరంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు బాల్య వివాహాలు నిర్మలుద్దాం భవిష్యత్తుకు పునాదిద్దాం విద్య ద్వారానే చిన్నారి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని అని పేర్కొన్నారు తెలియజేశారు ఆడపిల్లలు సమాజానికి మణిహారాలని పేర్కొన్నారు ఆడపిల్లలు పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు ఆడపిల్లలు దేశాన్ని గర్వకారణం అని పేర్కొన్నారు బాలికలు రానున్న రోజుల్లో తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు బాల కార్మికుల నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక కృషి చేస్తున్నట్టు ఆయన అన్నారు చిన్నారి బాలికలు సెల్ ఫోన్లకు అలవాటు పడవద్దని పేర్కొన్నారు చిన్నారులు కృషి పట్టుదలతో చదవాలని అన్నారు బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అని కార్యక్రమం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బాలికల రక్షణ కోసం షీ టీం పథకాలు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు బాలికలు క్రీడారంగంలో సాంస్కృతిక రంగంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ఎవరైనా బాలలచే పని చేపినట్లైతే అయితే1098 కి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు వారి వెంట సంగీత విద్వాన్సులు బాలల హక్కుల ప్రజావేదిక సలహాదారులు గిటార్ రావు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

-షాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని షాపూర్ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా శనివారం నాడు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. వారితోపాటు వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు గాదె రాజశేఖర్ , రఘువీర్ పండిత్, దేవులపల్లి నర్సింహా, శ్రీశైలం యాదవ్, నాయకులు జిల్లా జగదీష్, కపిల్ దేవ్, జిల్లా విశాల్, గాదె రామ్మోహన్, కుక్కల నరసింహ,బొర్రా చంద్ర శేఖర్, ఉదయ్, శ్రీధర్ బాబు,సయ్యద్ గౌస్ పాషా,కర్రే శ్రీనివాస్, యాదయ్య,రాజు, జిల్లా శ్రీనివాస్, కిషోర్,జేమ్స్,నవీన్, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెసిడెంట్ అధికారులకు శిక్షణ

దేవరుప్పుల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):



గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం ప్రెసిడెంట్ అధికారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ అధికారి, స్థానిక ఎంపీడీవో, మేనక పౌడెల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆడేపు అండాలు, ఎంఈఓ గుంటిపల్లి కళావతి, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ తాటి పుష్పలత, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆర్పీలు పొదల వెంకన్న, ఆంజనేయులు, అశోక్, తిరుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ధరావత్ వెంకన్న, ధరావత్ కీమా నాయక్, సుహాసిని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంతాల లింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి

హుస్నాబాద్.తెలంగాణ పత్రిక. 29



కోహెడ మండలం కూరెల్ల గ్రామానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంట్ కాంతాల రఘు చందర్ రెడ్డి తాత ,రిటైర్డ్ టీచర్ కాంతాల లింగారెడ్డి గత వారం రోజుల క్రితం మరణించగా వారి నివాసంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారితోపాటు బిఆర్ఎస్ సీనియర్ యూత్ నాయకులు గుగ్గిళ్ళ కార్తీక్ ఖాత శ్రీకాంత్ తదితరులు

## BRS పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.29



అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ శ్రీమతి పొడిచెట్టి లలిత వెంకన్న రాజు రణధీర్ BRS పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం చేరుతున్నామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన కేసీఆర్ గొప్ప నాయకులని కేసీఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఏ ఎన్నిక వచ్చిన BRS పార్టీ గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు మండల పార్టీ అధ్యక్షులు పెసర సాంబరాజు గారు మాజీ జెడ్పిటిసి బీ లు నాయక్ మాజీ జెడ్పిటిసి భూక్య మంగా శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అక్కన్నపేట మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ బిజెపి లో చేరిక

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల్ సిరికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు శ్రీ నాంపెల్లి శ్రీధర్ గారు ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు కండువా కప్పి బీజేపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి,కాసోజీ ప్రతాప్,తెడ్డు మహేష్,వొద్దాటి సునీల్,భూమేష్,గంగాధర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పల్లాసుందర్ రామ్ రెడ్డి

దేవరుప్పుల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):



మండలంలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన గణపురం ఉప్పలయ్య తల్లి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఉప్పలయ్యతోపాటు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య తల్లి వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. టిఆర్ఎస్ గ్రామ ఇంచార్జి కూతాటి నరసింహులు, గ్రామ శాఖ అధ్యక్షులు తోకల రాజు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ నాయకులు వీరసరపు ఆగేష్, బాలరాజు, ఉప్పునూతుల నరసింహులు, బోయిన నరేష్, భరత్, బోయినీ లింగస్వామి, పి. రమేష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

**-తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు**

**అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్**

(తెలంగాణ పత్రిక నవంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలల బతుకు లేకుండా పోయింది ఎందుకంటే రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ వలన మాలలకు రిజర్వేషన్లు లేకుండా పోయాయి విద్యా, ఉద్యోగ, ఉపాధి, ప్రమోషన్లలో తీవ్ర అన్యాయం జరుగుతుంది దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఈదేశంలో "కులం" బతకాలంటే ఈదేశ రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు ఆ కులానికి దక్కాలి అప్పుడే ఆ కులం ఆత్మగౌరవంతో బతుకుతుంది లేకుంటే కను మరుగవుతుంది.. తరతరాలుగా నిరాధారణ గురైన దళిత వర్గాల్లో మాల సామాజిక వర్గం ఒకటి ఈ సామాజిక వర్గం తెలుగు నేలమీద ప్రతి ఉద్యమంలో ముందు వరుసలు ఉండి త్యాగం చేసినటువంటి చరిత్ర ఉంది. ఆ సామాజిక వర్గాన్ని ఆర్థికంగా రాజకీయంగా చంపాలని కుట్ర ఈతెలుగు నేలమీద అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతూనే ఉన్నారు మనతో పాటు అంటరానితనాన్ని ఎదుర్కొన్న కులమే మనల్ని శత్రువుగా చూపిస్తూ తెలుగు నేలమీద మనల్ని దోచుకునే వారిగా ముద్ర వేయడం జరిగింది... ఆ విషయాన్ని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు పౌర సమాజం నమ్మింది వాస్తవాలు చెప్పడంలో కూడా మనం ఫెయిల్ అయ్యాం ఇది వాస్తవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ వలన 6 నెలలుగా ఉద్యమం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకున్న పాపాన పోలేదు.. ఆ పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కూడా ఒక మాట మాట్లాడలేదు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన మాల కమ్యూనిటీని తడిబట్టతో గొంతు కోసింది కాబట్టి.. మన ఆకాంక్షను మనకు జరుగుతున్న నష్టాన్ని తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ చేసిన వర్గీకరణ వల్ల మనము ఏ విధంగా అన్యాయం జరిగిందో ఎలా నష్టపోతున్నామో మనకు జరుగుతున్న నష్టం కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాన్ని వారికి గుర్తు చేస్తూ చట్టాన్ని సవరించుకోవాలని డిమాండ్ చేస్తూ... వారికి కనువిప్పు కలిగేలా మనం ఉద్యమించాలి డిమాండ్స్ ...



1,ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించాలి

2 ,మాలలకు న్యాయమైన వాటా అయిన రెండు శాతం రిజర్వేషన్లు పెంచి కేటాయించాలి

3, 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థి ఉద్యోగ యువకులారా.. మనకు అన్యాయం చేసి మనకు రిజర్వేషన్ లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి తొగరు భాస్కర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కరాటే వేణు, నగర అధ్యక్షులు తలారి రాధాకృష్ణ, జిల్లా నాయకులు కొట్టే నాగేంద్రబాబు, మేకల రవి, తురక సురేష్, పాగ యోనా తదితరులు పాల్గొన్నారు

## చౌదర్ గూడ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొమ్ము మనీషా గోపాల్

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 29 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన కొమ్ము మనీషా గోపాల్ శనివారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలు చౌదరిగుడ గ్రామస్తులతో కలిసి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. చౌదర్ గూడ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న కొమ్ము గోపాల్ గెలుపుపై బీమా వ్యక్తం చేశారు గతంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం, సమస్యల పరిష్కార దిశగా ఆలోచన పరిజ్ఞానం కలిగి ఉండడంతో గెలుపు పై ధీమా వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బుర్కుంట సతీష్ కొమ్ము జంగరావ్, కుమ్మరి పెంటయ్య, మంచలం సంతోష్,నామినేషన్ రమేష్, పవన్, ఎపురు సురేష్, రాము సురేష్, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



జన్నారం మండల ప్రతినిధి నవంబర్29(తెలంగాణ పత్రిక)

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. శనివారం జన్నారంలోని ఆర్ఆర్ఎస్ బ్యాంకెట్ హాల్ లో మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి నాయకులు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అందరూ కలిసి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ గా పోటీ



జన్నారం మండల ప్రతినిధి నవంబర్29(తెలంగాణ పత్రిక)

గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాగుల శైలజ శంకర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆమె పొన్కల్ గ్రామపంచాయతీలో ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను అందించారు. గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక సౌకర్యాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి తన లక్ష్యమని ప్రజాప్రతినిధిగా ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తానని వెల్లడించారు. గ్రామ అభివృద్ధి కోసమే తాను ఎన్నికల బరిలో ఉన్నానని అన్నారు.తనను సర్పంచ్ గా గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని శైలజ శంకర్ కోరారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

బిక్కనూర్, నవంబర్ 29,( తెలంగాణ పత్రిక)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ బాలగోని రాజగౌడ్, వారితోపాటు రెడ్డి సంఘం మండల ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, బండి బాబా గౌడ్ వెంకట స్వామి గౌడ్, రాము గౌడ్, సూరం శ్రీధర్, ధనరాజ్, మెరుపుల గణేష్, కాశగౌని శ్రీనివాస్, భూషణం, స్వామి,చెల్లిమెడ బాబు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి, పలు సంక్షేమ కార్యక్రమాలకు సంతోషపడి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శ్రీనివాస్ చారి, సత్తయ్య, బాలు,భాగ్యరెడ్డి, సురేందర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎల్లం రెడ్డి లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**-సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు. ఆర్ఎన్ రమేష్ డిమాండ్**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29

అమరచింత మున్సిపల్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు పెండింగ్లో ఉన్నందున సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ నాగరాజు వినతి పత్రం సమర్పించారు సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలని నెల నెల ఇవ్వకుండా మూడు నెలల పాటు పెండింగ్లో పెట్టడం తో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అప్పులు చేసి జీవనం కొనసాగిస్తున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలని చెల్లించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ సార్ గారిని కోరడం జరిగింది. 18 నెల పిఎఫ్ పెండింగ్లో ఉన్నందున పిఎఫ్ ని వెంటనే కార్మికుల పిఎఫ్ అకౌంట్ లో జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు చలిచాలని జీతంతో బ్రతుకుతుంటే ప్రభుత్వాలు నెలల తరబడి కార్మికులకి వేతనాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులని విస్మరించిందని, బీసీ మంత్రి అయిన వాకిటి శ్రీహరి నియోజకవర్గంలోని కార్మికులకి పెండింగ్ వేతనాలు ఉండడం, మంత్రి వాకిటీ శ్రీహరి గారికి అవమానకరమని అన్నారు. వెంటనే మంత్రి గారు జోక్యం చేసుకొని రాబోయే, క్రిస్టమస్ పండుగ



దృష్టిలో ఉంచుకొని కార్మికులకి మూడు నెలల వేతనాల బకాయిలను చెల్లించాలని మంత్రి వాకిటీ శ్రీహరిని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఎం . ప్రభాకర్, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, కాకి శ్రీను, రాజశేఖర్, చిన్న,శ్రీనివాస్, మహేందర్, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

## భీమారం లో పాడి రైతుల సంక్షేమంపై కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ అవగాహన కార్యక్రమం

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 29



భీమారం మండల కేంద్రంలో కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులకు కళ్యాణ లక్ష్మి, పాడి రైతు బరోష, స్కాలర్షిప్లు, పాడి సంక్షేమ నిధి, విద్యార్థుల కోసం విద్యా ప్రోత్సాహకాలు, సబ్సిడీ రుణాలు వంటి సంక్షేమ పథకాల పై సమగ్ర వివరణ ఇవ్వబడింది.ఈ కార్యక్రమంలో మేనేజర్ గంద్ర రవీందర్ రావు, డాక్టర్ చిట్టిమల రాములు, సూపర్వైజర్లు రాజేష్ మరియు రమేష్, పాల కేంద్ర నిర్వాహకుడు పల్లి భీమయ్య, డైరీ అధ్యక్షుడు లిసెట్టి నర్సయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

## నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

నార్సింగి నవంబర్ 29 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను శనివారం ఆర్డీవో జయచంద్ర రెడ్డి పరిశీలించారు.అనంతరం కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు.అభ్యర్థుల నుంచి తీసుకునే నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు చెప్పరు.ఏవైనా అనుమానాలుంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీవో ప్రీతి రెడ్డి, ఎంపీఓ సయ్యద్,పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## బెండాలపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా బొర్రా లలిత

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 29, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున బొర్రా లలిత సురేష్ బెండాలపాడు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ సమన్వయంతో మరియు ఏకాభిప్రాయ ప్రతిపాదన మేరకు అందరి ఏకగ్రీవ ఆమోదంతో బెండాలపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రకటించటం జరిగింది. బొర్రా లలిత ఇదివరకే ఎంపిటిసిగా పని చేసిన అనుభవం ఉందని మరియు ప్రజల్లో తన చేసిన మంచి పనులను గుర్తించి పార్టీ అధిష్టానం నిర్ణయించింది.

## ఆత్మకూర్ అమరచింతలో పర్యటించిన మంత్రి వాకిటి శ్రీహరి



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 29

ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాలలో పర్యటించిన వాకిటి శ్రీహరి ఆయా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా శనివారం ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మండలాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారన్నారు ఆత్మకూరు అమరచింత మండలాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐయూమ్ ఖాన్ మండల అధ్యక్షులు మహేందర్ మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు తిరుమలేశు ఎస్సీసీఎల్ అధ్యక్షులు ప్రకాష్ ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంత నాయక్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాయల్ బ్రేక్స్ పై చర్యలు తీసుకోవాలి

**-జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం..**

హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పరిధిలోని రాయల్ బేక్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము వినతి పత్రం అందజేయడం జరిగింది. రాము మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ పక్కకు రాయల్ బ్రేక్స్ పేరుతో నడుస్తున్న బేకరీ ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ అనుమతులు లేకుండా కేక్స్, పప్స్, బ్రెడ్స్, బిస్కెట్స్ తయారు చేస్తున్న అన్నారు. రాయల్ బ్రేక్స్ పై గతంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయగా తనిఖీలు చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ బేకరీలో కాలం చెల్లిన కెమికల్స్ గుర్తించినారు అని అన్నారు. కాలం చెల్లిన కెమికల్స్ ను అక్కడే పారబోసి ఇట్లాంటి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి మ్యానుఫ్యాక్చరింగ్ లేని బేకరీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.ం

# మౌలిక వసతుల కల్పన కు సహకరించండి

**-కమిషనర్ హేమంత్ ని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 29.



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా , కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీలకు రాజీనామా రాణా సమక్షంలో బీజేపీ పార్టీలో చేరిక





నల్లబెల్లి నవంబర్ 29 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జక్కోజు కృష్ణ, కొండ్లె శ్రావణ్, మంద లోకేష్, త్రికోవెల గోవర్ధన్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, సీనియర్ నాయకులు కొండ్లె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా పసుపులేటి శ్రీలత

(తెలంగాణ పత్రిక నవంబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో నేలకొండపల్లి సర్పంచ్ బరిలో సర్పంచ్ గా ఉన్నత విద్యావంతురాలిని నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- చివరి రోజు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.**
**- భారీ ఎత్తున క్యూ కట్టిన జనం, పటిష్ట బందోబస్తు ఏర్పాటు.**
**- ఎన్నికల నియమావళి అమలు చేయాలని ఆదేశాలు.**
**- జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్పోస్టులు నిర్వహిస్తుండగా, అందులో మూడు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 29 :-





ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా పోలీసు చర్యలు చేపడుతున్నట్టు, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అధికారుల ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడతలో చివరి రోజు నామినేషన్ సందర్భంగా శనివారం రోజు ఇచ్చోడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న చివరి నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. చివరి రోజు కావడంతో భారీ ఎత్తున ప్రజలు క్యూ కట్టి తమ గ్రామ పంచాయతీల పరిధిలో తమ సత్తా చాటుకోవడానికి నామినేషన్ దాఖలు చేయడం తో, నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చోడ గ్రామపంచాయతీ భవనంలో ఇచ్చోడ, దుబాయ్ పేట్, అడేగామా కె, అడేగామా బి గ్రామాల నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. దాని పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తి కావాలని అధికారుల ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో మూడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లు జైనథ్ పిప్పర్ వాడ, బోథ్ ఘన్పూర్, తలమడుగు లక్ష్మీపూర్ లలో అదే విధంగా జాతీయ రహదారిపై నేరడిగొండ నందు రోల్ మామడ చెక్పోస్ట్ ద్వారా ఎన్నికలలో ప్రభావితం చేయకుండా డబ్బు, మద్యం, ఇతరత్రా సామాగ్రి తరలకుండా పర్యవేక్షించడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని గుర్తించి బైండోవర్ చేస్తూ కట్టడి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ సిఐ బండారి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రం లోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితి కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ఈ రోజుతో ముగియనున్న నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ నేటితో 29వ తేదీతో మొదటి విడత ముగియనున్నదని అన్నారు. 30వ తేదిన స్క్రూటినీ నిర్వహించడం జరుగుతుందన్నారు. నామినేషన్ కోసం వచ్చే అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి క్రమబద్ధంగా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో తగిన వసతులు ఏర్పాటు చేయాలని సంబంధించిన సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాల కొరకు నిర్వహిస్తున్న ఎన్నికలను ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ ,శ్రీనివాస్, జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# మండల విద్యాధికారి పై ఆర్ జె డి కి ఫిర్యాదు

**-పాఠాలు బోధించకుండా జీతం పొందుతున్న ఉపాధ్యాయుడి పై చర్యలకు వినతి**
**-ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట విద్యార్థులకు తీవ్ర అన్యాయం**
**-విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్ జె డి హామీ**
**-అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎంఈఓ, ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతా**
**-అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా..**
**-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్**

హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



మండల విద్యాధికారి తన కార్యాలయ అవసరాల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుడిని నియమించుకోవడం మరియు విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయుడు ముఖ్యంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠాలు బోధించకుండా మండల విద్యాధికారి తో కుమ్మక్కై డిప్యుటేషన్ పేరిట ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట టైంపాస్ చేస్తున్నాడని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్ జె డి) వరంగల్ కె సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార దుర్వినియోగం కు పాల్పడుతూ తన కార్యాలయ అవసరాల కొరకు డిప్యుటేషన్ పేరిట బోధనేతర పనులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని కేటాయించుకొని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టానుసారంగా వ్యవహరించడం రాజా ద్రోహం కిందకు వస్తుంది అని మండిపడ్డారు ఎంఈఓ తో కుమ్మక్కైన ఉపాధ్యాయుడు సైతం తన బాధ్యతలను విస్మరించి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది అని ఇలా చేయడం తప్పు అని తెలిసి కూడా ఆత్మ విమర్శ చేసుకోకుండా అన్యాయంగా జీతభత్యాలు పొందుతున్నాడని ఇట్టి విషయం తెలిసి కూడా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వీరికి జీతం బిల్లులు చేయడం ఎంతవరకు సమంజసం అని పాఠశాలకు రావాల్సిన ఉపాధ్యాయుడు రాకపోకపోవడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది అని తెలిసి కూడా సదురు పాఠశాల ఉపాధ్యాయుడు సైతం పట్టించుకోకపోవడం దారుణమైన చర్య తక్షణమే ఎంఈఓ ను మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి తగిన గుణపాఠం చెప్పాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు స్పందించిన ఆర్ జె డి విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చినట్లు తెలిపారు వారి ఇరువురి పై చర్యలు తీసుకునేంత వరకు ఎంత దూరం అయినా వెళతానని అన్నారు.

## మహిళలపై హింస నిర్మూలన కోసం అందరం బాధ్యతగా ఉండాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్**

కామారెడ్డి ,నవంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి మరియు ఉమెన్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఎన్జీఓ సంయుక్త ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా కోర్టు సముదాయంనుండి ఒక అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ వరప్రసాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి,అయన మాట్లాడుతూ "మహిళలపై హింస నిర్మూలన కోసం ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ మరియు సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలి. హింసకు గురైన ప్రతి మహిళ న్యాయ సహాయం పొందేలా న్యాయ సేవా సంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. చట్టపరమైన రక్షణతో పాటు సామాజిక అవగాహన పెరిగినప్పుడే మహిళలపై హింస పూర్తిగా తగ్గుతుంది" అని తెలిపారు. పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ కార్యక్రమాన్ని కార్యదర్శి నాగరాణి అందరిని సమన్వయము చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె కార్యక్రమ నిర్వహణలో సక్రమ పర్యవేక్షణ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సుమలత , జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి కె. సుధాకర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి శ్రీమతి దీక్షా మానిటరింగ్ కోఆర్డినేటర్స్ సోలంకీ రాణి, యం.రమేష్ మరియు వారి సిబ్బంది, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కామారెడ్డి టౌన్ సీఐ నరేష్, అడ్వకేట్ శాబానా బేగం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, రిసోర్స్ పర్సన్స్, కామారెడ్డి జిల్లా కోర్టు పరిపాలన అధికారి మంథ్య, సూపరింటెండెంట్లు జే. భుజంగరావు మరియు వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, సిబ్బంది, ఎన్జీఓలు, పారా లీగల్ వాలంటీర్లు, కమ్యూనిటీ మిడియేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కవ్వ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా కుక్కల ఇందిరమ్మ నామినేషన్

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 29, తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధి లోని కవ్వ గూడ గ్రామానికి చెందిన కుక్కల ఇందిరమ్మ గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా నామినేషన్ దాకలు చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లో శనివారం గ్రామ సర్పంచ్ అభ్యర్తిగా నామినేషన్ పత్రాలను నర్కుడ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాకలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్తి కుక్కల ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజల సమక్షంలో నామినేషన్ వేయడం జరిగిందన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# దోమకొండ సర్పంచిగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి మోడల్ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతా

**-సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్**

కామారెడ్డి , నవంబర్ 29 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోని అతి పెద్దదైన అత్యంత జనాభా కలిగిన దోమకొండ మేజర్ గ్రామపంచాయతీని జిల్లాలోనే మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని దోమకొండ సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్ అన్నారు. శనివారం దోమకొండ సర్పంచ్ గా మరో రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఒక్కసారి దోమకొండ సర్పంచిగా అవకాశమిస్తే జిల్లాలోని ఆదర్శవంతమైన గ్రామంగా దోమకొండను తీర్చిదిద్దడానికి అవకాశం ఇవ్వాలని దోమకొండ ప్రజలను కోరారు. దోమకొండలో సర్పంచ్ అభ్యర్థులుగా గతంలో చాలామందికి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం ఒక్కసారి నాకు అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లి పుట్టిన గ్రామానికి తీర్చుకుంటారని అన్నారు. దోమకొండ గ్రామానికి తన సేవలు అందించాలని ఉద్దేశంతో అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆమోదం మేరకు దోమకొండ సర్పంచి పోటీలో నిలిచినట్లు తెలిపారు. ప్రజల సహకారం లేనిది గెలుపు సులభం కాదని, అందరి అవకాశం ఇస్తేనే విజయం సాధిస్తామని అన్నారు. గ్రామానికి తన సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తో పాటు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పాలన కొనసాగాలని ఉద్దేశంతోనే ఎన్నికల్లో ముందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజలు అత్యధికంగా తనకు ఓటు వేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. తనకు సహకరిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తన మద్దతు ధరలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయానికి వికలాంగత అడ్డు కాదు









**-సవ్యాంగులకు దీటుగా దివ్యాంగుల ప్రతిభ...... -జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సవ్యాంగులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆయా పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు,అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు, దివ్యాంగులు, జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి ఆదరించండి..ప్రజాసేవ చేసే భాగ్యాన్ని కల్పించండి

**-కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల విజయ-రవీందర్ దంపతులు**
**-శనివారం నామినేషన్ దాఖలు**

జయశంకర్‌భూపాలపల్లిజిల్లాప్రతినిధి,తెలంగాణపత్రిక,నవంబర్29



మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి, ఆదరించాలని, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల విజయ-రవీందర్ దంపతులు మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలను వేడుకుంటున్నారు. శనివారం చాట్ల విజయ-రవీందర్ లు నామినేషన్ వేశారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ ప్రజాదారణ కలిగిన నాయకుల కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వేట కొనసాగించారు. ఈ క్రమంలో అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా పేరున్న చాట్ల విజయ-రవీందర్ ను మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. చాట్ల విజయ భర్త రవీందర్ మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తూ, నిరుపేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ..ప్రజలలో మంచి గుర్తింపు పొందాడు. కుల, మతాలకతీతంగా చాట్ల రవీందర్ చేస్తున్న సేవలను మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రజలు నిరంతరం కొనియాడుతుంటారు. చాట్ల విజయ-రవీందర్ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో ప్రత్యర్థి పార్టీలలో సర్పంచ్ గా పోటీ చేయడానికి అభ్యర్థులు ఎవరు ముందుకు రావడం లేదు. దీన్ని బట్టి చూస్తే చాట్ల విజయ-రవీందర్ కు ప్రజలలో ఉన్న ప్రజాధారణ ఏంటో స్పష్టమవుతుంది. ప్రత్యర్థి పార్టీలపై ఆయన ప్రభావం ఎంత ఉందో తెలుస్తుంది. ఏదిఏమైనాప్పటికీ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రత్యర్థి పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. తన సేవలతో ప్రజల మనసును గెలుచుకున్న ఆర్ఎంపీ వైద్యుడు డాక్టర్ రవి సతీమణి సర్పంచ్ గా పోటీ చేస్తుండడంతో ప్రజలంతా ఆమె వైపు మొగ్గుచూపడం విశేషం.

# ఎన్నికల దృశ్య సభ ర్యాలీ ఊరేగింపులు బహిరంగ సమావేశాలు నిషేధం

**-తహసిల్దార్ మారుతి రెడ్డి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తాహసిల్దార్ మారుతి రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ అల్లర్లు నివారించడానికి మేజిస్ట్రేట్ ఆదేశం విఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 163 ప్రకారం గంభీరావుపేట మండల పౌరులందరూ నామినేషన్ స్వీకరణ కేంద్రాలు (09) సమీపంలో మీతో పాటు అనేక మంది ఇతర వ్యక్తులు సమావేశమవబోతున్నారని తెలిసి ఏటువంటి సభ, ర్యాలీ, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు తేదీ: 03.12.2025 నుండి 09.12.2025 వరకు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరగనున్న గ్రామపంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికలకు, నామినేషన్ల ప్రక్రియకు ప్రశాంతమైన ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని నాకు కనిపించడం వలన నేను ఇందుమూలంగా బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163ని ప్రకటిస్తున్నాను గ్రామపంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికలు జరిగే ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు ఉన్న క్రింది ప్రదేశాలలో 100 మీటర్ల వ్యాసార్థంలో అటువంటి సమావేశాలను నిషేధిస్తున్నాను మరియు తేదీ: 03.12.2025 నుండి 09.12.2025 వరకు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అటువంటి సభ, ర్యాలీ, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలలో పాల్గొనవద్దని మిమ్మల్ని ఖచ్చితంగా హెచ్చరిస్తు ఆదేశిస్తున్నాను.

గంభీరావుపేట మండలంలో ఉన్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాల జాబితా

1.గ్రామపంచాయతీకార్యాలయం,సముద్రలింగాపూర్,
2. గ్రామపంచాయతీ కార్యాలయం, గోరంటాల,
3 గ్రామపంచాయతీ కార్యాలయం, దమ్మన్నపేట,
4. గ్రామపంచాయతీ కార్యాలయం, గంభీరావుపేట,
5. గ్రామపంచాయతీ కార్యాలయం, నర్మాల,
6. గ్రామపంచాయతీ కార్యాలయం, కొల్లమద్ది,
7. గ్రామపంచాయతీ కార్యాలయం, కొత్తపల్లి,
8. గ్రామపంచాయతీ కార్యాలయం, లింగన్నపేట,
9. గ్రామపంచాయతీ కార్యాలయం, మల్లారెడ్డిపేట

# కడ్తాల్ లో ఘనంగా దీక్ష దివాస్

ఆమనగల్లు నవంబర్ 29 తెలంగాణ పత్రిక



రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చిందో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బి అర్ ఎస్ శ్రేణులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. ఈరోజు తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు లాయక్ అలీ, నరసింహ ,అశోక్, రామచంద్రయ్య , మహేష్, పాండు నాయక్ , దాసు, యాదయ్య, నాగర్జున్, కృష్ణ, జంగయ్య, రాజు, శ్రీకాంత్, సురేష్, సత్యం, రవి, వెంకటేష్, జగన్, శేఖర్, కుమార్, అంజి కుమార్, మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించారు. వరి కొనుగోలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ను వేగవంతం చేయాలని, అవసరమైన టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,రోజువారీగా ఎన్ని క్వింటాళ్ల వరి లోడింగ్ జరుగుతున్నది అన్న దాని పై పర్యవేక్షణ పెంచాలని ఐకెపి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వరి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఏపీఎం మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కొడిమ్యాలలో బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ.సమావేశం

**-ఇందిరమ్మ ఇళ్లు, సైకిళ్ల పంపిణీపై కేంద్రం కృషి**
**-సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి**

కొడిమ్యాల, నవంబర్ 29. (తెలంగాణ పత్రిక)



కొడిమ్యాల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామగ్రామాన ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. 1,45,000/- మంజూరు చేయడం వంటి చర్యలను ఆయన ఉదహరించారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలలకు దూర ప్రాంతాల నుండి నడిచి వచ్చే విద్యార్థుల ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ జరిగిందని తెలియజేశారు. వచ్చే సంవత్సరం నుంచి 10వ తరగతి విద్యార్థులతో పాటు 9వ తరగతి చదివే విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేస్తామని ఆయన ప్రకటించారు.?అన్ని విధాలుగా దేశ ప్రజల అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని, కేంద్ర ప్రభుత్వం పట్టణాల నుంచి పల్లెల వరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తోందని ప్రతాప రామకృష్ణ తెలిపారు.త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలను ప్రస్తావిస్తూ, మండలంలోని 24 గ్రామపంచాయతీలలో బీజేపీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుక శ్రావణ్, బీజేపీ మండల అధ్యక్షుడు బండ నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాంపల్లి రాజేశం, నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, తాళ్లపల్లి వెంకట్రావు, అక్కెనపల్లి నరేష్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

**-జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిద్దతపై వివరించిన అడిషనల్ కలెక్టర్**



సంగారెడ్డి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పారదర్శక నిర్వహణకు ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు కార్తీక్ రెడ్డి, రాకేష్ లు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నాడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులతో సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి,మరియు వ్యయ పరిశీలకులు రాకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన వివిధ ఏర్పాట్లను పరిశీలకులకు వివరించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసిందని, రేపటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున, అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు, ఏర్పాట్ల పురోగతి గురించి పరిశీలకులు ఆయా నోడల్ అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఆయా నోడల్ అధికారులు తమ తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో పలు గ్రామాలకు బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక



సూర్యాపేట జిల్లా నడిగూడెం, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశానుసారం శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను ఎన్నుకున్నారు రామపురం బండారు వీరబాబు యాదవ్, చెన్నకేశవపురం మేకల నాగరాజు,సిరిపురం మొక్క శ్రీనివాస్ గౌడ్, వల్లపురం ఒట్టికూటి నాగమణి, శ్రీరంగాపురం షేక్ లతీఫ్, చాకిరాల మొగలగాని వీరలక్ష్మి, నారాయణ పురం నాగిరెడ్డి కవిత, రత్నవరం కనకం గోపి లను నియమించడం జరిగింది. మిగిలిన గ్రామాలకు ఆదివారం ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశం మండల బీజేపీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జాన్సన్ నాయక్



జన్నారం మండల ప్రతినిధి నవంబర్29(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం దేవుని గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చొప్పదండి మనోహర్ నానమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని పాటించేలా చర్యలు

**- నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి.**



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 29

నిబంధనలను అనుసరించి, ఎన్నికల నియామవళిని పాటించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని నర్సాపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహిపాల్ రెడ్డి అన్నారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వసతుల గురించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం గురించి తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది కోసం పాఠశాల ప్రాంగణాన్ని ఆర్డీఓ పరిశీలించడం జరిగింది. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, అందుకు అన్ని పార్టీల నాయకులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఉప తహసీల్దార్ షఫీయొద్దిన్, గిర్ధవర్ నిరంజన్, ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల నిర్లక్ష్యం ఇప్పుడు హడావుడి ఎందుకు

**- 3,000 కోట్లు పోతాయనే భయంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కోమటిరెడ్డి రాంఘోపాల్ రెడ్డి**

ఇల్లంతకుంట, నవంబర్ 29 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పత్రికా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంఘోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రెండు సంవత్సరాలుగా పంచాయతీ ఎన్నికలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం, కేంద్రం నుంచి రావాల్సిన 3,000 కోట్ల నిధులు ల్యాప్స్ అవుతాయనే భయంతో త్వరగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమైందని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక దృష్టితో ఇల్లంత కుంట మండలానికి 1.30 కోట్లు ఈజీఎస్ ఫండ్స్, ఎంపీ నిధుల ద్వారా 18 బోర్లు, గ్రామ పంచాయతీ





లకు వాటర్ ప్లాంట్లు మంజూరు చేశారని తెలిపారు. బదనపల్లి నుండి పెద్దలింగాపూర్ డబుల్ రోడ్డు, తంగళ్ళపల్లి నుండి ఇల్లంతకుంట రహదారి వంటి ఎన్నో పనులు కేంద్ర నిధులతోనే పూర్తయ్యాయని ఆయన చెప్పారు.తన జీతం నుండి పదో తరగతి విద్యార్థుల ఫీజులు చెల్లించటం, సైకిళ్ల పంపిణీ చేసిన విషయాన్ని కూడా రాంఘోపాల్ రెడ్డి గుర్తుచేశారు. ఉచిత బియ్యం పథకంలో కేంద్రం కేజీకి 33, రూపాయలు రాష్ట్రం కేవలం 2 రూపాలు మాత్రమే భరిస్తుందని ఆయన తెలిపారు.గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అన్నీ కేంద్ర నిధుల వల్లే సాధ్యమయ్యాయి" అని స్పష్టం చేశారు.ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిచే బీజేపీ సర్పంచ్‌లకు 10 లక్షల ప్రత్యేక నిధులు ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు స్వాగతిస్తున్నారని, వారిని విజయం దిశగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు బత్తిని సాయిగౌడ్, దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ, మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతి రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అమంగల్ లో ఘనంగా దీక్ష దివాస్

ఆమనగలు నవంబర్ 29 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా అమనగల్ పట్టణంలో దీక్ష దివస్ ని పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు మరియు పార్టీ శ్రేణులు, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు,పార్టీ అధ్యక్షులు డాక్టర్ పత్యానాయక్ అందరూ కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ అమరణ నిరాహార దీక్ష కూర్చొని కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో ఆనాడు ఆమరణ నిరాహార దీక్ష కూర్చొని సకలజనులని ఏకం చేసిన దినంగా ఈరోజు నవంబర్ 29 దీక్ష దివస్ అని తెలిపారు.కెసిఆర్ ఆనాడు ఆమరణ నిరాహార దీక్ష సకల జనులను ఏకం చేసి విద్యార్థి ఉద్యోగ సంఘాలను ఏకం చేసి





తెలంగాణ సాధించడం జరిగిందనీ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు ఖలీల్ భాయ్ మాజీ ఎంపీటీసీ సరిత పంతులు నాయక్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్, మాజీ ఉప సర్పంచ్ జన్య నాయక్, రమేష్ నాయక్, రూప్ సింగ్ నాయక్,యూత్ వింగ్ అధ్యక్షులు వద్దే. వెంకటేష్, పరమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, ఎస్సి సెల్ అధ్యక్షులు లందం. యాదయ్య, కొమ్ము ప్రసాద్,నాగిళ్ళ జగన్ కృష్ణవేణి నాయక్, మల్యా నాయక్, మల్లేష్ నాయక్, మహేష్ నేత, శ్రీకాంత్ నాయక్, దేవేందర్, రంజిత్, శివ,మణిపాల్ నాయక్,హుమ్లా నాయక్, గణేష్ నాయక్, మల్లేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 29.

కొండాపూర్ 104 డివిజన్ హఫీజ్ పేట్ ప్రేమనగర్ బి.బ్లాక్ లో అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అనే పేరు చెప్పుకుంటున్నామంటే దానికి బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ వాళ్ళనే సాధ్యమైందని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెలియట్లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. మాజీ మంత్రి కేటీఆర్ కోట్ల రూపాయల నిధులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇచ్చారని. ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినప్పటి నుండి ఎన్ని కోట్ల నిధులు తెచ్చారు ప్రజల సమక్షంలో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసేవారికి కార్పొరేటర్ ఎన్నికలలో మరియు ఎమ్మెల్యే ఎన్నికలలో అవకాశాలు ఇప్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే మాధవరావు కృష్ణ రావు హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే గాంధీ పై







వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు తిరిగిరావాలని కృష్ణారావు కోరారు. మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి చెప్పినట్లు జై తెలంగాణ అనే పదం ఎమ్మెల్యే గాంధీ నోటు వెంట రాలేదని. దానికి సాక్ష్యం మాజీ కార్పొరేటర్ సాయిబాబా అని చెప్పడం ఎంత ఆశ్చర్యంగా ఉందని . మన తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉండడం ఇంకా మనం ఉండనిస్తున్నామంటే ప్రాంతీయ విభేదాలు లేకుండా. స్నేహభావంతో కలిసి ఉండాలని కెసిఆర్ గారి ఆలోచన అని ఈ సందర్భం గా తెలిపారు . మా కార్యకర్తలను పోలీసు వారు ఇబ్బంది పెడుతు కేసులు బనాయిస్తున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని పోలీసు వారికి సూటిగా చెప్పారు. అల్లావుద్దీన్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్లో ఏ సమస్య వచ్చినా ప్రజలతో పాటు ఉంటూ వారి సమస్య పరిష్కరిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా. మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి. కంటెస్టెండ్ కార్పొరేటర్ రవి యాదవ్. సీనియర్ నాయకులు రంగారావు. వాల హరీష్ రావు. గంగారం సంగారెడ్డి , బాబు మోహన్ మల్లేష్. శ్రీనివాస్ గౌడ్. చందానగర్ శ్రీకాంత్ . మహిళ నాయకురాలు రోజా.డివిజన్ సీనియర్ నాయకులు సంతోష్. బాలరాజ్. లక్ష్మణ్ . మహేందర్. రాజశేఖర్ యాదగిరి. శ్రీను నాయుడు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు,

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసిన ధన్వంతి దంపతులు





దేవరుప్పుల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. డిసిసి అధ్యక్షురాలుగా తనను నియమించినందుకుగాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడు తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిశారు వారందరికీ కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ధన్వంతీ దంపతులు మాట్లాడుతూ పెద్దలందరిని కలిసి వారికి ధన్యవాదాలు తెలిపి వారి ఆశీర్వాదాలు పొందినట్టు వెల్లడించారు.

# అక్టోబర్ నెల ప్రగతి చక్ర పురస్కారాలు అందజేత





**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (తెలంగాణ పత్రిక):**

వనపర్తి ఆర్టీసీ డిపోలో అక్టోబర్ 2025 నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు, మెయింటెనెన్స్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ ప్రగతి చక్ర పురస్కారాలు, ప్రశంసపత్రాలు మరియు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రయాణికుల పట్ల మరింత మర్యాదపూర్వకంగా ప్రవర్తించి సేవలందించడం, అలాగే రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీ సేవలపై ఉన్న విశ్వాసం మరింత పెరిగేలా పని చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను శభాష్ అంటూ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ నేతృత్వం వహించగా, సూపర్వైజర్లు, పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

# మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. భారతమ్మ నామినేషన్ దాఖలు

**తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి**



కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జి భారతమ్మ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆయన నన్ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండ దండలతో పోటీ చేస్తున్నట్లు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో వల్ల మార్చాల గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని జి భారతమ్మ తెలిపారు. మార్చల గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ భారతమ్మ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల బరిలో క్యాతరాజు కవిత

**– కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్, 29)**



గ్రామ ప్రజల ఆశీస్సులు..భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు దీవెనలతో ప్రజా సేవే లక్ష్యంగా క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామానికి చెందిన క్యాతరాజు లింగమూర్తి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ..గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ..వారికి ఏ సమస్య వచ్చిన నేనున్నానని ముందు వరసలో ఉంటూ..ప్రజల ఆశీస్సులను పొందాడు. ఈ క్రమంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే..బీసీ మహిళకు రిజర్వుడు అయిన స్థానంలో..ప్రజల అభిప్రాయం మేరకు తన సతీమణి కవితను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రంగంలోకి దింపి నామినేషన్ దాఖలు చేసినట్లు లింగమూర్తి తెలిపారు. తనను ఆదరించి అంకుషాపురం గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా కవిత విలేకరులకు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై మొదటగా దృష్టి సారించి..వాటి పరిష్కార మార్గానికి గ్రామ పెద్దల సహకారంతో కృషి చేస్తానన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**– గూడూరు మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ వాస్తవ్యులు ఎలుపుగొండ రాములు మృతి చెందారు. విషయం తెలుసుకున్న గూడూరు మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం వారి స్వగృహానికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు ముత్యం శ్రీనివాస్, కామగాణి యాకయ్య, బత్తుల రమేష్, అశోక్, కొయ్యడా సుధాకర్, టిఆర్ఎస్. పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి భాషిపాక నవీన్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

**ఇల్లంతకుంట నవంబర్ 29 తెలంగాణ పత్రిక**



జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన-2025లో కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వ్యర్థ నిర్వహణ అంశంపై చేసిన మోడల్‌తో కె. అర్లిన్ ప్రథమ స్థానాన్ని సాధించి, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అయ్యారు.జిల్లాలోని అనేక పాఠశాలల నుంచి వందలాది ప్రాజెక్టులు పోటీలో నిలిచిన సందర్భంలో అర్లిన్ ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ మాట్లాడుతూ, "మా విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు రాష్ట్రస్థాయిలో కూడా మంచి గుర్తింపు వస్తుందని విశ్వసిస్తున్నాం అన్నారు. అర్లిన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థిని, గైడ్ టీచర్ బాలకృష్ణను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# బండి రాములు సతీమణి నామినేషన్

**భిక్కనూరు, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోగల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ బండి రాములు, సతీమణి బండి చంద్రకళ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు, ఈ సందర్భంగా బండి చంద్రకళ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను సర్పంచిగా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి నా వంతుగా సాయశక్తులుగా కృషి చేస్తానని తెలిపారు, కార్యకర్తలు, కుల సంఘ సభ్యులు బండి సిదగిరి, పసుల రమేష్, బత్తుల యాదగిరి, ఉప్పరి రమేష్,రాజు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**– బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.**

**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 29**



మండలంలోని చెంది జేఎస్ఆర్ పంక్షన్ హాలులో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ తెలిపారు. స్థానిక ఎన్నికలలో అనుసరించాల్సిన విది విధానాల కోసం సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల కార్యకర్తల స్థాయి విస్తృత సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని రమణ గౌడ్ తెలిపారు. సమావేశానికి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ కో ఆప్షన్ మెంబర్లు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘాల ప్రతినిధులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో**



**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 29**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కార్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ సతీమణి దొంతిరెడ్డి అరుణ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆమెకు రాజిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ సెగూరి చంద్రాగౌడ్, బండారి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వేములకొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం .

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 29.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఎమ్మెల్యే నివాసంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యేను కలిసినారు . సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం ను ఎన్నికల్లో గెలవాలని ఎమ్మెల్యే శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మాజీ నెంబర్ ఎస్కే రసూల్ జిల్లా నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తి పులిపలుపుల అంజయ్య కాడిగళ్ల రవి గాజుల యాదగిరి గుండు కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ.

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 29.**



తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసన సభ్యుడిగా ఎన్నికై యాదవ జాతికి కిరీటం చేర్చిన గౌరవ శ్రీ వల్లాల నవీన్ యాదవ్ కొరకు నిర్వహించిన సన్మాన మహోత్స వానికి శేరి లింగం పల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రవీందర్ యాదవ్, గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, పాములేటి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

**- బి.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, టిఆర్ఎస్ పార్టీకి పార్టీకి గుడ్ బై చెప్పి, కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బైరబోయిన సారయ్య , పెండ్లీ రాజయ్య , పెండ్లీ రాకేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను విజయంతో కైవసం చేసుకుని, మంత్రి సీతక్కకు కానుకగా ఇస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఽ

# రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అనన్య ఉపాధ్యాయురాలు నాగరాణి




గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 28 29 తేదీలలో జరిగిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మానక్ పోటీలలో 90 ప్రాజెక్టులలో రాష్ట్రస్థాయికి 9 ప్రాజెక్టులు సెలెక్ట్ అయ్యాయి తొమ్మిది ప్రాజెక్టులలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కాలేజ్ నర్మాల నుండి ఉమెన్ సేఫ్టీ ట్రాకింగ్ సిస్టం అనే ప్రాజెక్టుకు విద్యార్థిని ఎం అనన్య 9వ తరగతి గైడ్ టీచర్ నాగరాణి లు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా వీరిని జిల్లా సైన్స్ ఆఫీసర్ తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సృజన ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సంగారెడ్డి ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్

సంగారెడ్డి నవంబర్ 2 9(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగు తున్నందున డిసెంబర్ ఒకటవ తేదీన జరగవలసిన ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య శనివారం తెలిపారు. పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ బడదని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వాయిదా ఎన్నికల ప్రక్రియకు సంబంధించింది కాబట్టి ప్రయాణి కార్యక్రమం ఎన్నికల వరకు చేయరాదని నిర్ణయించారు.

# నామినేషన్ వేసికాంగ్రెస్ నాయ కుని భార్య



భిక్కనూరు, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పెద్ద బచ్చ నరసింహారెడ్డి సతీమణి పెద్ద బచ్చ సరిత ఈరోజు నామినేషన్ సమర్పించారు, సరిత మాట్లాడుతూ గ్రామ ప్రజలు మాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి నా వంతుగా సాయిశక్తుల కృషి చేస్తానని తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డ





సంగారెడ్డి, నవంబర్ 29(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, జడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, హౌసింగ్ పీడీ చలపతిరావుతో కలిసి కాశీపూర్,కంది రైతు వేదికలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, నామినేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ. పాల్గొన్నారు.

# 998 సర్వే నంబర్ కోహెడ డంపింగ్ యార్డ్ ను మార్చాలని. ఆర్. డీ. వో కీ వినతిపత్రం సమర్పించిన

**-సామాజిక కార్యకర్త, వేంకటేశ్వరపల్లి గ్రామస్థుడు పిడిశెట్టి రాజు**

**- కోహెడ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను (వెంకటేశ్వర్లపల్లి)మా గ్రామానికి మార్చాడాన్ని తక్షణమే రద్దు చేయాలనీ కోరుతూ....**

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.29



సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈరోజు హుస్నాబాద్ ఆర్ డీ వో రాంమూర్తికీ వినతిపత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అక్కడ మార్కెట్ కమిటీ ఆఫిస్ మరియు గోదాం మరియు మిషన్ భాగీరథకు సంబంధించిన వాటర్ స్టోరేజ్ సంపు,పెద్దమ్మ తల్లి దేవాలయం ,చేపల చెరువు,పబ్లిక్ వుండే దగ్గర్లో మరియు చుట్టూ వ్యవసాయం చూసుకొని బ్రతికే వారు వ్యవసాయ కూలీలు, గోదాంలో మండల రైతులు పండించిన పంటను అమ్ముకునే రైతులు మిషన్ భగీరథ అధికారులు,మార్కెట్ అధికారులు,జనాలు తిరుగే సమీపంలో కోహెడ గ్రామనికి చెందిన డంపింగ్ యార్డ్ చేస్తే భయంకరంగా వుంటుంది. వెంకటేశ్వపల్లి గ్రామం వరకు కాలుష్యం, దుర్వాసన వస్తుంది. ఇట్టి డంపింగ్ యార్డుకు ఒక్క కిలోమీటరు దూరంలో కోహెడ క్రాసింగ్ వుంటది అక్కడ వున్న కుక్కలు వెంకటేశ్వరపల్లి కుక్కలు చెత్త చెదారం తిని కుక్కలకు ఎర్రి లేసి మనుషులకు మరియు పిల్లలకు దగ్గర్లో వుండే వ్యవసాయ కూలీలకు, గొదాంలో వుండే రైతులకు పబ్లిక్ కీ ప్రాణ భయం ఉంటుంది. మా వెంకటేశ్వరపల్లి నివాసుల పక్షాన కోరుతున్నాం.. దయచేసి మా గ్రామంలో కోహెడ గ్రామానికి చెందిన డంపింగ్ పెట్టవద్దని దీనిని తక్షణమే (రాద్దుచేయాని) మార్చాలని మా వెంకటేశ్వర పల్లి గ్రామస్థుల అందరి పక్షాణ వెడుకుంటున్నామని రాజు పేర్కొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**-భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు**

జయ శంకర్ భూపాల పల్లి జిల్లా ప్రతి నిది తెలంగాణ పత్రిక: (నవంబర్, 29)




సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు తెలిపారు. శనివారం నామినేషన్ల గడువు ముగిస్తుండడంతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని ఆయన సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఈనెల 11న జరగబోయే మొదటి విడత సర్పంచ్ ఎన్నికలను ఏలాంటి గొడవలకు తావు లేకుండా, మంచి వాతావరణంలో సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. మండలంలో రౌడీ షీటర్లు ఎన్నికల్లో ఎలాంటి గొడవలు సృష్టించొద్దన్నారు. అలాంటి వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తూ..వారిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాప్ ల యజమానులు ఎన్నికల దృష్ట్యా మద్యాన్ని విక్రయించవద్దన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా

**- కమలాపూర్ సర్పంచ్ అభ్యర్థి అడ్వకేట్ వెంగళ విజయ్**

**- కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(నవంబర్ 29)



కమలాపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అడ్వకేట్ వెంగళ విజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడిగా యువకుడిగా ప్రజాసేవలో నిత్యం ఉంటున్నటువంటి తనకి ఈ స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్ గా తనకి అవకాశం ఇవ్వాలని ఆయన కమలాపూర్ గ్రామ ప్రజలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను లబ్ధిదారులందరికీ అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు. తాను అడ్వకేట్ వృత్తిలో ఉండి చాలామంది ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేశానని తనకి సర్పంచ్ గా అవకాశం ఇస్తే కమలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో ఆయన పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా,, మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, బాలసాని రమేష్,పుల్ల శ్రీనివాస్, ఆడెపు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కమలాపూర్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది వివాహిత ఆత్మహత్య

హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)



ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపానికి గురై వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది.ఈ విషాదకర సంఘటన కేశవాపూర్ (జమ్మికుంట)లో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గంగారపు చంద్రయ్య ఫిర్యాదు మేరకు ఈ వివరాలు వెల్లడయ్యాయి. చంద్రయ్య తన పెద్ద కూతురు పాతకాల విజయరాణి (35)ని 16 సంవత్సరాల క్రితం జమ్మికుంటలోని కేశవాపూర్‌కు చెందిన కిరణ్ కుమార్ కు ఇచ్చి వివాహం చేశారు. కిరణ్ కుమార్ పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు.అయితే, కిరణ్ కుమార్ సంపాదన ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో విజయరాణి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతూ, మనస్తాపానికి గురయ్యేవారు..నవంబర్ 27 న, ఫిర్యాది చంద్రయ్య, అతని భార్య కేశవాపూర్‌లోని కూతురి ఇంటికి వచ్చారు. నవంబర్ 28, రోజున ఉదయం సుమారు 9 గంటలకు, గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది.వెంటనే ఆమెను హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జమ్మికుంటలోని విజయసాయి హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ నవంబర్ 29, మధ్యాహ్నం 2 గంటలకు విజయరాణి మరణించింది. తన కూతురు కేవలం ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై ఈ నిర్ణయం తీసుకుందని ఫిర్యాది చంద్రయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి

రాజేంద్ర నగర్ ప్రతినిధి, నవంబర్ 29,తెలంగాణ పత్రిక

శంషాబాద్ లోని బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆనాడు కెసిఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చేపట్టిన నిరాహార దీక్ష స్మరించుకుంటూ జిల్లా కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి , శంషాబాద్ మండల్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు , రాజేంద్రనగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.



# చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బిస్లరీ ఇంటర్నేషనల్ యాజమాన్యం

- బిస్లరీ పై డీసీఎల్ కేసు పెట్టాలి
- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య
- 29వ రోజు బిస్లరీ కార్మికుల ఆందోళన కొనసాగుతున్నది

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 తెలంగాణ పత్రిక

ఐడిఏ పాశమైలారం పారిశ్రామిక వాడలోని బిస్లరీ ఇంటర్నేషనల్ సంస్థ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తోందని, యాజమాన్యంపై డీసీఎల్ తక్షణమే కేసు నమోదు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య డిమాండ్ చేశారు. శనివారం జరుగుతున్న కార్మికుల ఆందోళన కార్యక్రమానికి ఆయన మద్దతు తెలియజేశారు. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కార్మికులకు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును వినియోగించు కున్నందుకు ఐదుగురు కార్మికులను సస్పెండ్ చేసి




చార్జ్‌మెమోలు ఇవ్వడం తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. కార్మికులను బెదిరించడం, యూనియన్‌పై కక్షసాధింపు చర్యలు తీసుకోవడం ఆపాలని ఆయన హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. యాజమాన్యం కార్మికులను విధుల్లోకి బేశరత్తుగా తీసుకోవాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిస్లరీ యూనియన్ అధ్యక్షుడు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. కార్మికులపై సూపర్వైజర్లు, హెచ్ఆర్ వేధింపులను వెంటనే నిలిపివేయాలని కోరారు. పరిశ్రమ గేటు వద్ద డీసీఎం వాహనాన్ని అడ్డంగా పెట్టి నిరసనను అడ్డుకోవడం యాజమాన్యం ధోరణి ఏమిటో స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. కార్మికులను బానిసలుగా చూడడం సరికాదని, న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, పార్లే యూనియన్ జనరల్ సెక్రటరీ సంతోష్ గౌడ్, హిమ్మల్ యూనియన్ జి.సె రోషన్, సెనర్జీ యూనియన్ నాయకులు మురుతుజ, శ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగరాజు, నవీన్, అజయ్, ప్రవీణ్, కృష్ణ కుమార్, సతీష్ గౌడ్ సహా పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లో యధావిధిగా ప్రజావాణి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్
- కామారెడ్డి ,నవంబర్ 29, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని 25 వ నంబర్ (ప్రజావాణి మిని సమావేశ మందిరం) లో దరఖాస్తులు స్వీకరణ కొనసాగుతుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులందరూ ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సి



ఉండటం వల్ల, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీనికనుగుణంగా 2025 డిసెంబర్ 1, 8, 15 తేదీల సోమవారాల్లో, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను కలెక్టరేట్ లోని ప్రజావాణి మిని సమావేశ మందిరంలో స్వీకరించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణతో పాటు ప్రజల సమస్యలను కూడా సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు, వినతులను నిర్ణీత తేదీలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లంతకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు తొలి స్థానాలు

ఇల్లంతకుంట నవంబర్ 29 తెలంగాణ ఊ

రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ బాలికల ఉన్నత పాఠశాలలో 28, 29 తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లంతకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రతిభా పంట పండించింది. రెండు విభాగాల్లో తొలి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించింది.ఆరోగ్యం–శుభ్రత అంశంలో పదో తరగతి విద్యార్థిని వొడునాలా రేష్మ రూపొందించిన స్మార్ట్ తొడుగులు నమూనా మొదటి స్థానం దక్కించుకుంది. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఉడుత మహేష్ చంద్రా మార్గనిర్దేశనం చేశారు.స్థిర వ్యవసాయం అంశంలో ఎనిమిదో తరగతి విద్యార్థి పెంటల సాత్విక్ రూపొందించిన స్మార్ట్ ధాన్య ఎండబెట్టే నమూనా తొలి స్థానాన్ని అందుకుంది. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సల్వాజీ మధుసూదన్ రావు గారు గైడ్‌గా వ్యవహరించారు.విజయం సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యా




యురాలు ప్రేమలత ఉపాధ్యాయులు అభినందించారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లలో దళితులకు తీవ్ర అన్యాయం

ం– మాదిగ ఐక్యవేదిక నాయకులు,వేల్పుల భాస్కర్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాత నగర్ మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు కేటాయించిన సర్పంచ్ మరియు వార్డుల రిజర్వేషన్లలో సుజాతనగర్ మండల దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని మాదిగ ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు, సుజాతనగర్ మండల కేంద్రంలో శనివారం నాడు జరిగిన ఐక్యవేదిక సమావేశంలో రిజర్వేషన్ల విషయమై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో గతంలో కంటే ఇప్పటి రిజర్వేషన్లలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, గతంలో మండల ప్రాంతంలో ఒకటి రెండు చోట్ల



సర్పంచులకు ఎస్సీలకు అవకాశం ఉండేదని, ఈసారి అది పూర్తిగా లేకుండా పోయిందని అన్నారు, మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకు గాను కార్పొరేషన్ లో ఏడు విలీనం కాగా మిగతా 13 గ్రామ పంచాయతీలకు మొత్తం ఎస్టీలకు కేటాయించారని కనీసం వార్డులకు కూడా దళితులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని, గతంలో ఉన్న ఎస్సీ వార్డులు కూడా ఇప్పుడు ఎస్టీలకు కేటాయించారని అందులో నామినేషన్ వేయడానికి కూడా ఒక ఎస్టి ఓటర్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక దళిత జీవన సరళిని కూడా పరిగణలోకి తీసుకోవాలని, దళిత సమాజం రాజకీయ అభ్యున్నతి లోకి రావాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, తమ ఆవేదనను కలెక్టర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు సిరిగిరి మురళి, ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షులు అంగిశెట్టి రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,పసుపులేటి తిరుపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దామరవంచ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భూక్య పద్మ బద్రునాయక్ నామినేషన్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– నవంబర్ 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని దామరవంచ గ్రామ సర్పంచిగా, కాంగ్రెస్ అభ్యర్థి భూక్య పద్మ బద్రు నాయక్ ఈరోజు నామినేషన్ వేశారు. దామరవంచ ప్రజలు నాకు అవకాశం ఇస్తే ప్రజల సేవ చేస్తానని, ప్రజలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతానని, భూక్య పద్మ బద్రునాయక్ దామరవంచ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.



## బండి రాములు సతీమణి నామినేషన్

భిక్కనూరు, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోగల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ బండి రాములు, సతీమణి బండి చంద్రకళ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు, ఈ సందర్భంగా బండి చంద్రకళ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను సర్పంచిగా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి నా వంతుగా సాయశక్తులుగా కృషి చేస్తానని తెలిపారు, కార్యకర్తలు, కుల సంఘ సభ్యులు బండి సిదగిరి, పసుల రమేష్, బత్తుల యాదగిరి, ఉప్పరి రమేష్,రాజు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

## పార్టీ సీనియర్ నాయకులు వారి సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా నామి నేషన్ సమర్పించారు.

భిక్కనూరు, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పెద్ద బచ్చ గారి నరసింహారెడ్డి గారి సతీమణి పెద్ద బచ్చ గారి సరిత ఈరోజు నామినేషన్ సమర్పించారు, సరిత మాట్లాడుతూ గ్రామ ప్రజలు మాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి నా వంతుగా సాయిశక్తుల కృషి చేస్తానని తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాలూరపోలింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. నవంబర్ 29.

నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని సా లురా పోలింగ్ కేంద్రం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల చివరి రోజు సందర్భం గా అభ్యర్థులు ప్రజలు అధికసంఖ్యలో వచ్చి నామినేషన్లు వేస్తున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బో దన్ టౌన్ సీఐ వెంకట్ నారాయణ తమ సిబ్బందితో అధికారుల కు నామినేషన్ వేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు

## కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జగదీష్ తండ్రి మృతి పట్ల సంతాపం తెలిపిన

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాండురంగాపురం తండా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర జగదీష్ తండ్రి,జగ్ చందర్, మృతి చెందారు.శనివారం పాల్వంచ మండలం పరిధి పాండురంగాపురం లోని జగదీష్ స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి పూలమాలవేసి నివాళు లర్పించారు. మాజీ సర్పంచ్ జగదీష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి,ఎర్రం శెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న, మార్గం అంకయ్య,హుస్సేన్, అనుబ్రోలు వెంకట్రావు,పిట్టల రాము,చిట్యాల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ.

- ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన డిసిపీ, ఏసిపి
- పోలీస్ బందోబస్త్ మధ్య సజావుగా నామినేషన్

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 29, తెలంగాణ పత్రిక.



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం నామినేషన్ ముగింపు నేపథ్యంలో మండల పరిధిలోని నరుకుట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా డిసిపి రాజేష్, ఏ సి పి శ్రీనివాస్, శ్రీ నరేందర్ రెడ్డి ఇతర పోలీసు బందోబస్తుల తో కలిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. సిబ్బందిని ఏ విధంగా నామినేషన్ ప్రత్యేక జరుగుతుందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు.

## కొత్తపల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా పుప్పల సైదయ్య నామినేషన్ దాఖలు .

- పోచారం నా రాజకీయ గురువు.
- ఆయన సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా.



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 29.

కొత్తపల్లి గ్రామస్తులు ఆశీర్వదిస్తే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కొత్తపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి పుప్పల సైదయ్య అన్నారు. స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. 2001లో సర్పంచ్‌గా తన సతీమణి జయశ్రీ గెలుపొందారని గుర్తు చేశారు. కొత్తపల్లి క్యాంప్ దేవుని గుట్ట తండా కొత్తపల్లి గ్రామస్తులు గెలిపించారని పేర్కొన్నారు. నా గెలుపుకు కృషి చేసిన వారికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామానికి చేసిన అభివృద్ధి పనులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామంలోని అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ పుప్పల జయశ్రీ అన్నారు. గ్రామంలోని దేవుని గుట్ట చెరువు ఊర చెరువు మరమ్మత్తులు ఆహార హామీ పథకంలో చెరువుల పూడికతీత కాలనీలోని మురికి కాలువల నిర్మాణము కొత్తపల్లి క్యాంపులో మహిళా మండలి భవనము త్రాగునీటి వాటర్ ట్యాంకులు దేవుని గుట్ట తండా వడ్డెర కాలనీ కొత్తపల్లి క్యాంపు నందు చేతిపంపు బోరులు వేయడం జరిగిందన్నారు.గ్రామ ప్రజల కోసం మళ్లీ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలంగాణ పత్రిక ప్రతినిధితో తెలిపారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వారి ఆశయాలను అనుగుణంగా నిస్వార్థంగా సేవలు అందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని మళ్లీ గ్రామ ప్రజలు కోరుకుంటే వారికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని సర్పంచ్చ్ గా తనను గెలిపించి మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన గ్రామ ఓటర్లకు గ్రామస్తులకు కోరారు.

## చీకటిలో ట్రాక్టర్ ట్రక్ ను బైక్ ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి.





కోదాడ : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి శుక్రవారం గణపవరం గ్రామానికి చెందిన షేక్ జానీ పాషా తండ్రి మౌలాలి (24) అతను తన యొక్క సొంత పనిమీద తన మోటార్ సైకిల్ నెంబర్ గల దాని పై గణపవరం గ్రామం నుండి కోదాడకు వెళ్తుండగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో గుడిబండ గ్రామ శివారుకు వెళ్లేసరికి రోడ్డుమీద ట్రాక్టర్ బేరింగ్ నెంబర్ గల డ్రైవర్ అయిన అమ్మనబోయిన నవీన్ అనాధను ఎలాంటి ఇండికేటర్స్ మరియు సూచికలు లేకుండా ట్రాక్టర్ ను రోడ్డుమీద నిలపగా జానీ పాషా తన మోటార్ సైకల్ నడుపుకుంటు వెళ్ళి చీకటిలో అట్టి ట్రాక్టర్ ట్రక్కు వెనకాల ఢీ కొట్టి కిందపడి తలకు తీవ్ర గాయాలు రక్తస్రావం అవడంతో అక్కడికక్కడే మరణించినాడు. మృతుడు తండ్రి అయిన షేక్ మౌలానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రైతు సోదరులు ట్రాక్టర్ వాహనాలకు వెనక వైపున ముందు జాగార్ధ చర్యగా రోడ్డు ప్రమాధాలు జరకుండా ఉండుటకు రేడియం స్టీక్కర్స్ వేసుకోవాలని మరియు ద్విచక్రవాహనదారులు ప్రయాణం సమయంలో విధిగా తలకు హెల్మెంట్ ధరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోగలరు అని విజ్ఞప్తి చేస్తూ కోదాడ రూరల్ ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

# కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో నిరాహార దీక్ష మొదలు పెట్టి ఢిల్లీ మెడలు వంచిన నేత కేసీఆర్

- తెలంగాణ సాధించి పదేళ్లపాటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన నేత కెసిఆర్ : కాపు సీతాలక్ష్మి
- కేసీఆర్ లేనిదే తెలంగాణ లేదు: కాపు కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దీక్షతో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నేత కేసీఆర్ అని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన నేతా కేసీఆర్ అని కొనియాడారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. తులం బంగారం, మహిళలకు రూ.2500, 4 వేలకు పెన్షన్ పెంచలేదని, రూ.15వేలు ఇస్తామన్న రైతు బందును పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని స్పష్టం చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పార్టీ ఆవిర్భావం నాటి నుంచి ఎన్నో కష్టాలకు ఓర్చి ఉద్యమంలో భాగస్వాములు అయ్యామని తెలిపారు.కెసిఆర్ వెంట సింగరేణి కార్మికులు నడిచారు అన్నారు.నాడు పిడికెడు మందితో పోరాటం చేస్తే హేళన చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 కోట్ల మంది ప్రజలను ప్రభావితం చేసిన కెసిఆర్ గారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామ్యం ఉన్నందుకు సంతోషంగాఉందన్నారు. కేసీఆర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు.. అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని పంచాయతీ ఎలక్షన్ లలో కోలుకోలేని దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు..

## మాసానిపల్లి సర్పంచ్ గా పెద్ద పట్లోల సునంద ఏక గ్రీవంగా ఎంపికకు గ్రామస్తుల తీర్మాణం

కామారెడ్డి,నవంబర్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానాగిరెడ్డిపేట మండలం మాసానిపల్లి గ్రామ సర్పంచిగా పెద్ద పట్లోల సునంద భర్త కిషన్ రెడ్డిని ఎంపిక చేస్తూ గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు.శుక్రవారం గ్రామంలో గ్రామస్తు లందరు సమావేశమై చర్చించారు. సర్పంచి పదవి స్థానాన్ని జెనరల్ మహిళకు రిజర్వ్ చేశారు.దీంతో గ్రామస్తులు అన్ని పార్టీలు,వర్గాలు సమావేశంలో పాల్గొని సునంద ను సర్పంచ్ గా ఎంపిక చేస్తూ తీర్మానించారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎంపిక చేసి తీర్మానం చేశారు. ఆదివారం నుండి నామినేషన్ల దాఖలు చేసే పర్వం ప్రారంభం కానుంది. ఈ క్రమంలో గ్రామం నుండి ఎంపికైన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. అయితే ఎంపిక చేసిన అభ్యర్థులు కాకుండ వేరే అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా ఉంటే గ్రామ పంచాయతీ పాలక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటిస్తారు. ఇదే సాంప్రదాయం అన్ని గ్రామాల్లో జరిగితే గ్రామాల్లో ఎలాంటి అలజడులు,విభేదాలకు చోటు ఉండదు. గ్రామాభివృద్ధికి ఇదొక నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. వార్డు సభ్యులుగా అందరూ మహిళలే మాసానిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మహిళ తో పాటు 8 వార్డులకు గాను సభ్యులను కూడా అన్ని వార్డులను మహిళలనే ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మొత్తం ఈ గ్రామ పంచాయతీ లో మహిళలలే కీలకంగా మారారు. సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ మహిళలనే ఎంపిక చేయడం జిల్లాలో నే



ప్రథమం. ఇది ఒక విశేషాంగ చెప్పవచ్చు.

## కవ్వాల్ కదన రంగం అప్పుల 'కల్ రామ్'కు అభివృద్ధి బలం అవినీతి పై ప్రజల అగ్నిపరీక్ష!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30:

జన్నారం మండలంలోని కవ్వాల్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పుడు కేవలం ఇద్దరు అభ్యర్థుల మధ్య పోరాటం కాదు, అది నిబద్ధతకు, నిధుల కొరతకు మరియు గత పాలనలో జరిగిన అక్రమాలకు మధ్య జరుగుతున్న ఒక యుద్ధం. ఈ స్థానిక ఎన్నికల పోరాటం మొత్తం ఇద్దరు కీలక వ్యక్తుల చుట్టూ తిరుగుతోంది: గతంలో గ్రామానికి సేవ చేసినా, ఓటమి పాలైన కాల్ రామ్, మరియు ఆయనకు ప్రధాన పోటీదారుగా నిలిచిన సక్రు. అభివృద్ధి చేసినా ఓడిన నాయకుడు: కాల్ రామ్ వ్యూహం గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ, మాజీ సర్పంచ్ కాల్ రామ్ ఇప్పటికీ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన పాలనలో చేసిన పనులను గ్రామ ప్రజలు 'ఎన్నడూ లేనివి'గా కీర్తిస్తున్నారు. నిబద్ధతకు నిదర్శనం: గ్రామంలో పంచాయతీ భవనం లేకపోతే, ప్రభుత్వ నిధుల కోసం చూడకుండా, ఏకంగా ?20 లక్షలకు పైగా సొంత డబ్బును లేదా అప్పును పెట్టి గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారు. పాఠశాలకు రక్షణ: ప్రభుత్వ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ కట్టించి, విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వ బకాయి: ప్రస్తుతం ప్రభుత్వమే ఆయనకు 20 లక్షల వరకు బకాయి పడటం, ఆయన నిజాయితీకి, గ్రామాభివృద్ధి పట్ల ఆయనకున్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనమని గ్రామస్తులు బలంగా నమ్ముతున్నారు. అభివృద్ధి పనులతో ప్రజల



హృదయాల్లో నిలిచిన కాల్ రామ్‌ను ఈసారి ఓటుతో గెలిపించి, ప్రభుత్వ బకాయిలకు ఆయన ఇచ్చిన సొంత డబ్బును ప్రజలే తిరిగి ఇచ్చినట్టుగా ఉంటుందని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. పోటీలో సక్రు: ఏకైక ప్రత్యామ్నాయం కాల్ రామ్‌కు గట్టి పోటీ ఇస్తూ, స్థానికంగా మంచి పట్టు సాధించిన సక్రు ఈ పోరును హోరాహోరీగా మార్చారు. కవ్వాల్ ప్రజల మనసులు గెలవడానికి ఇద్దరు నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. "కవ్వాల్ ప్రజల తీర్పును మార్చే శక్తి ఈ గ్రామంలో మా ఇద్దరికీ తప్ప వేరొకరికి లేదు. మేము చేసిన పనులను ప్రజలు గుర్తుంచుకున్నారు. మమ్మల్ని ఓడించే సత్తా ఈ ఎన్నికల్లో మరొక అభ్యర్థికి లేదు," అని కాల్ రామ్, సక్రు వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గత పాలకులపై ప్రజల ఆగ్రోశం: ఓటుతో 'బుద్ధి' చెప్పే సమయం ఈ ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశం.. మాజీ సర్పంచులుగా ఉన్నవారిపై ప్రజల్లో ఉన్న తీవ్ర ఆగ్రహం. గతంలో ఉన్న పాలకులు ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి, వారిని మోసం చేశారనేది



గ్రామస్తుల ప్రధాన ఆరోపణ. మోసాలు: ప్రభుత్వ భూములను అమ్ముకోవడం, భూ బదిలీలు (ట్రాన్స్‌ఫర్‌లు) ఇప్పిస్తామంటూ అమాయక రైతుల వద్ద డిపాజిట్ల పేరుతో భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తీర్పు: కవ్వాల్ ప్రజలు ఈసారి తమ ఓటును ఒక ఆయుధంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. గత పాలకుల అవినీతికి, అన్యాయానికి తమ ఓటుతో చిత్తుచిత్తుగా బుద్ధి చెప్పాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ముగింపు: ఈసారి కవ్వాల్ ఎన్నికల్లో అభివృద్ధి కోసం సొంత డబ్బు పెట్టిన కాల్ రామ్‌కు మద్దతుగా నిలుస్తారా, లేక నూతన ఆశలను రేకెత్తిస్తున్న సక్రు వైపు మొగ్గుతారా అనేది చూడాలి. అయితే, గతంలో మోసాలు చేసిన నాయకులకు మాత్రం తాము మద్దతు పలకబోమని, తమ ఓటుతో గుణపాఠం చెప్తామని కవ్వాల్ ప్రజలు ప్రతిజ్ఞ చేస్తున్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలాన ఇబ్బంది పడుతున్న వార్డు ప్రజలు

- మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకునే వారే లేరు అంటున్న వార్డ్ ప్రజలు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 27

వివాదాలకు కేరాఫ్ అడ్రస్ ఏది అంటే జగిత్యాల మున్సిపల్ అని ప్రజలకు తెలిసిన విషయమే. ఇక్కడ మున్సిపల్ అధికారులు అంటే కాంట్రాక్టర్లకు భయమే లేదు.సదరు కాంట్రాక్టర్లపై ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకునే అధికారే లేదు.విషయంలోకి వస్తే జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డులో పాత మురికి కాలువ డ్యామేజ్ అవ్వడం వలన దానిని తీసివేసి కొత్త మురికి కాలువ నిర్మించడం కోసం పనులు జరుగుతున్న వేళ,కాలనీ వాసులు తెలిపిన ప్రకారం నాసిరకం కంకర,సిమెంట్ వాడుతున్నారని కాలనీ ప్రజలు సదరు కాంట్రాక్టర్ ని అడగగా అతను పనిని మధ్యలో వదిలేయడం వలన, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువ తీసేయడం వలన ఇండ్లలోనికి పోవడం కష్టంగా మారింది.మురికి కాల్వపై కట్టుకున్న వంతెనలు తీసేయడం వలన, కాంట్రాక్టర్ పని మధ్యలో వదిలేయడం





వలన,మురికి కాలువపై కట్టెలను వంతెనలా చేసుకుని ఇళ్లలోకి వెళ్తున్నారు.దీనిపై మున్సిపల్ ఆఫీసులో కంప్లీట్ ఇచ్చినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు.ఇంకా ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సదరు కాంట్రాక్టర్ ద్వారా కాలువ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.